




www.aksharamtelugudaily.com

RNI NO: TELTEL/2018/75419

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం / తెలుగు దినపత్రిక

SUPHALA AKSHARAM

TUESDAY 26 TH AUGUST 2025 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 08 ISSUE : 151 COST : 3\- KHAMMAM, TELANGANA



మంగళవారం 26 ఆగస్టు 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 151 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ



CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## పర్యావరణ హిత మట్టి గణపతులనే పూజిద్దాం

సమాచారశాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక



## ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా

# అభివృద్ధి చేద్దాం

తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలలు
తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా
మహామహులంతా ఇక్కడి నుంచి ఉద్భవించిన వారే
ఓయూకు పూర్వ వైభం తీసుకొచ్చేలా ప్రతిపాదనలు
నిధులు ఇచ్చి అభివృద్ధి చేసేందుకు వెనకాడం
నరిసించే వారికి సమాధానం చెప్పేందుకు సిద్ధం
యూనివర్శిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ
ఓయూలో వసతి గృహాలను ప్రారంభించిన సిఎం రేవంత్





హైదరాబాద్,ఆగస్ట్25:
తెలంగాణ పదానికి ప్రత్యామ్నాయం ఉస్మానియా యూనివర్సిటీ అని, తెలంగాణ, ఉస్మానియా రెండూ అవిభక్త కవలల్లాంటివని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. చదువుతోపాటు పోరాటాన్ని నేర్పించే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు.. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది కూడా ఉస్మానియా యూనివర్సిటీ అన్నారు. ఉస్మానియా వర్సిటీలో రూ.90 కోట్లతో నిర్మించిన భవనాలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. దుందుభి, బీమా వసతి భవనాలను ప్రారంభించిన అనంతరం.. డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్‌లకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, వేం నరేందర్‌రెడ్డి, కోదండరామ్, ఓయూ వీసీ కుమార్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం ఉస్మానియా యూనివర్సిటీని సందర్శించిన సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. కొందరు వ్యక్తులు.. ఉస్మానియా యూనివర్సిటీని కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు. కానీ ఓయూకు పూర్వ వైభవం తీసుకురావాలని తాము నిర్ణయం తీసుకున్నామని వివరించారు. ఆ క్రమంలో 108 ఏళ్ల చరిత్ర కలిగిన వర్సిటీకి దళితుడిని వీసీ చేసి చూపించామన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ ఉద్యమానికి పురిటి గడ్డ ఉస్మానియా వర్సిటీనేనని

## ప్రొ. కొదండరామ్‌ను మళ్లీ

# ఎమ్మెల్సీ చేస్తాం

సుప్రీం కోర్టుకు వెళ్లి పదవిని రద్దు చేయించారు
ఓయూ పర్యటనలో బీఆర్ఎస్ నేతలపై రేవంత్ ఫైర్



**హైదరాబాద్,ఆగస్ట్25:**
ప్రొఫెసర్ కోదండరామ్‌ను మరో 15 రోజుల్లో మళ్లీ ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపిస్తానని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. తమ ప్రభుత్వం ప్రొఫెసర్ కోదండరామ్‌ను ఎమ్మెల్సీగా చేసిందని గుర్తు చేశారు. కానీ బీఆర్ఎస్ నేతలు.. సుప్రీంకోర్టు వరకు వెళ్లి ఆయన పదవిని తీయించేశారని విమర్శించారు. ప్రొ. కోదండరామ్ ఎమ్మెల్సీ పదవిని ఊడకొట్టేందుకు రూ. కోట్లు ఖర్చు చేశారంటూ బీఆర్ఎస్ నేతలపై నిప్పులు చెరిగారు. గత పదేళ్లలో యూనివర్సిటీని భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. అయినా.. ఎందుకు అంత శునకానందం మీకు అంటూ.. బీఆర్ఎస్ పార్టీ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ నాయకులు తమ ప్రయోజనాల కోసం చేతులెత్తేసినప్పుడు.. తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లింది

# దర్యాప్తునకు సహకరించండి

## ప్రభాకర్రావుకు సుప్రీం ఆదేశం

**న్యూఢిల్లీ,ఆగస్ట్25:**
ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ ఐపీఎస్ అధికారి ప్రభాకర్ రావు బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో మరోసారి విచారణ జరిగింది. వాదనలు విన్న ధర్మాసనం తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. దర్యాప్తునకు సహకరించాలని ప్రభాకర్‌రావును ఆదేశించింది. ప్రభాకర్ రావు దర్యాప్తునకు ఏమాత్రం సహకరించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. కేసు దర్యాప్తునకు సంబంధించిన స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసినట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఎలక్ట్రానిక్ పరికరాలు, సాక్ష్యాధారాలు టాంపరింగ్ చేశారని సిద్ధార్థ లూథ్రా అన్నారు. డేటా రికవరీ చేయడానికి కూడా సహకరించడం లేదని చెప్పారు. తాను స్వయంగా వచ్చి కేసు వివరాలు అన్నీ చెప్తానని ఆయన కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అప్పటివరకు పాస్ ఓవర్ ఇవ్వాలని కోరారు. ప్రభాకర్ రావు ఇచ్చిన ఎలక్ట్రానిక్ పరికరాలు అన్ని ఫార్మాట్ చేసి ఇచ్చారని సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌ట్యాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో కూడా ఎలాంటి డేటా లేకుండా చేశారని తుషార్ మెహతా అన్నారు. ప్రభాకర్‌రావు దర్యాప్తునకు సహకరించడం లేదని తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ఎన్నిసార్లు పిలిచినా దర్యాప్తునకు హాజరవుతున్నట్లు- ప్రభాకర్‌రావు తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన ల్యాప్‌టాప్ కూడా అదే స్థితిలో ఉందని, దానిలో ఎలాంటి సమాచారం లేదని తెలిపారు.



## జూబ్లీహిల్స్‌లో మరో

# ఆక్రమణ తొలగింపు

ప్రభుత్వ భూమికి కబ్జా చెర నుంచి విముక్తి

2వేల గజాల భూమి విలువ వందకోట్లు: హైడ్రా



**హైదరాబాద్,ఆగస్ట్25:**
హైడ్రా మరో ఆక్రమణను తొలగించింది. జూబ్లీహిల్స్ చెక్‌పోస్టుకు చేరువలోని ప్రధాన రహదారికి ఆనుకుని, ఆక్రమణలకు గురైన 2,000 చ.గ.ల భూమిని కాపాడినట్టు- హైడ్రా అధికారులు వెల్లడించారు. మార్కెట్‌లో ఈ భూమి విలువ సుమారు రూ.100 కోట్లుగా ఉంటుందని హైడ్రా పేర్కొన్నది. గత రెండు దశాబ్ధాలుగా అక్రమార్కుల చేతిలో కబ్జా అయిన భూమికి హైడ్రా సోమవారం విముక్తి కల్పించింది. జూబ్లీహిల్స్ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి సంబంధించిన ఈ భూమి లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిందని హైడ్రా తెలిపింది. పిల్లా సత్యనారాయణ వ్యక్తి ఆ భూమిని ఆక్రమించి, ఫేక్ ఇంటి నెంబర్ క్రియేట్‌చేసి అందులో నర్సరీ నడుతున్నాడనీ, ఆయనపై జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు కూడా నమోదైనట్టు- హైడ్రా అధికారులు వివరించారు. ఆ భూమిని జీహెచ్‌ఎంసి పలుమార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసింది. ఆక్రమణకు పాల్పడిన

# జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

ఎవ్వరైనా జైలుకెళితే పదవి ఊడాల్సిందే
కేంద్రహోంమంత్రి అమిత్ షా

న్యూఢిల్లీ,ఆగస్ట్25: ముఖ్యమంత్రి అయినా.. ప్రధానమంత్రి అయినా జైలు నుంచే పరిపాలన చేయడం ఎలా కుదురుతుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశ్నించారు. మన ప్రజాస్వామ్యానికి అది మర్యాదపూర్వకంగా ఉంటుందా? అంటూ విపక్షాలపై మండిపడ్డారు. ఓ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ అమిత్ షా ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈసందర్భంగా 130వ రాజ్యాంగ సవరణ బిల్లు సహా పలు అంశాలపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 2013 నాటి ఉదంతాన్ని ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీపై ధ్వజమెత్తారు. రాజ్యాంగ సవరణ బిల్లులో నైతికత లేదని విపక్షాలు అంటున్నాయి. నాడు లాలూ యాదవ్‌ను



# ఉస్మానియాను స్టాన్‌ఫోర్డ్, ఆక్స్‌ఫర్డ్‌లా అభివృద్ధి చేద్దాం

గుర్తు చేశారు. యూనివర్సిటీలు సమస్యలపై చర్చలకే కాదు..సైద్ధాంతిక అంశాలకు వేదిక సైతం కావాలని ఆయన ఆకాంక్షించారు. సామాజిక, సాంకేతిక అంశాలపై చర్చలు జరపాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. 1938 సాయుధ రైతాంగ పోరాటానికి ఊపిరిలూదిన గడ్డ ఇది.. దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన శివరాజ్ పాటిల్, పీవీ నర్సింహారావు ఈ యూనివర్సిటీ విద్యార్థులే.. ఉత్తమ పార్లమెంటే రియన్‌గా గుర్తింపు పొందిన జైపాల్ రెడ్డి ఈ యూనివర్సిటీ విద్యార్థినే.. తెలంగాణ నలుమూలలా ఏ సమస్య వచ్చినా మొదట చర్చ జరిగేది యూనివర్సిటీలోనే..అని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే.. యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర సాధనలో సమిధలయ్యారు.. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీది.. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగింది.. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని మేం ఆలోచన చేశాం.. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించాం.. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించాం.. తెలంగాణ సమాజాన్ని చైతన్యపరిచే మేధా సంపత్తిని ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఆశిస్తున్నాం.. అన్నారు. దేశానికి యువ నాయకత్వం అవసరం.. దేశంలో 60 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారే.. ఇది మన దేశ సంపద.. 21 ఏళ్ల వయసులో దేశానికి సేవలంది స్తున్నప్పుడు.. 21 ఏళ్ల యువకులు శాసన సభలో ఎందుకు అడుగుపెట్టకూడదు?.. తెలంగాణలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే ఆవేదన కలుగుతోంది.. యువతను గంజాయి, డ్రగ్స్ వ్యసనాలు పట్టి పీడిస్తున్నాయి.. గంజాయి, డ్రగ్స్ యువతను నిర్వీర్యం చేస్తున్నాయి.. ఆ వ్యసనాల నుంచి యువతను బయటపడేలా చేయాలి.. చదువు, చైతన్యం ఉంటేనే సమాజంలో రాణిస్తారు.. నా దగ్గర పంచడానికి భూములు లేవు, ఖజానా లేదు మీకు నేను ఇవ్వగలిగింది విద్య ఒక్కటే.. అన్నారు. మీ తలరాతలు మార్చేది చదువొక్కటే.. చదువు ఒక్కటే మిమ్మల్ని ధనవంతుల్ని చేస్తుంది, గుణవంతులను చేస్తుంది.. పేదరికం మాకు కొత్త కాదు.. ఆ పేదరికాన్ని చూసి వచ్చినవాళ్ళం.. పేదరికాన్ని పారద్రోలడం మాకంటే ఎక్కువ ఎవరికీ తెలియదు.. యూనివర్సిటీ అభివృద్ధి అధ్యయనానికి ఇంజనీర్స్ కమిటీ వేయాలని అధికారులను ఆదేశిస్తున్నా.. ఉస్మానియా యూనివర్సిటీని స్టాన్ ఫర్డ్, ఆక్స్ ఫర్డ్ స్థాయిలో తీర్చిదిద్దుతాం.. ఉస్మానియా యూనివర్సిటీ చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలవాలి.. ఉస్మానియా యూనివర్సిటీ– లేకపోతే తెలంగాణ రాష్ట్రమే లేదు.. యూనివర్సిటీ– అభివృద్ధికి ఏం కావాలో అడగండి.. అంచనాలు తయారు చేసి ఇవ్వండి..అని అన్నారు. మళ్లీ యూనివర్సిటీకి వస్తా.. ఆర్ట్స్ కాలేజీ వద్ద మీటింగ్ పెట్టి నిధులు మంజూరు చేస్తా..పోలీసులకు నేను ఆదేశిస్తున్నా.. ఆ రోజు యూనివర్సిటీ లో ఒక్క పోలీస్ కనిపించొద్దు.. నిరసన తెలిపే వారిని నిరసన తెలపనివ్వండి.. నేను రావొద్దని అడ్డుకునే వారికి సమాధానం చెప్పే చిత్తశుద్ధి నాకుంది.. కొంతమంది రాజకీయ నాయకులకు పదవులు పోయాయన్న ఆవేదన ఉంటుంది.. వాళ్ల కొడుకులను ఏదో చేద్దామనుకుంటే ఏదో అవుతున్నారని బాధ ఉంటది.. వారి ఉచ్చులో మీరు పడొద్దు.. సమస్య ఉంటే మాకు చెప్పండి.. మా మంత్రులు మీకు అందుబాటులో ఉంటారు.. కోదండరామ్ సార్ పై కుట్ర చేసి సుప్రీం కోర్టుకు వెళ్లి పదవి తొలగించారు.. ఇదేం పైశాచిక ఆనందం.. మళ్లీ కోదండరాం సార్ కు ఎమ్మెల్సీ ఇస్తాం..అని ప్రకటించారు. అపోహలకు లోను కాకండి.. అబద్ధాల సంఘం చెప్పే మాటలు నమ్మొద్దు..వాట్సాప్, సోషల్ మీడియాలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.. ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో సెంట్రల్ యూనివర్సిటీలో సింహాలు, ఏనుగులు ఉన్నాయని ప్రచారం చేసి అడ్డుకున్నారు.. తెలంగాణలో సింహాలు, ఏనుగులు లేనేలేవు.. మానవ రూపంలో ఉన్న మృగాలు ఉన్నాయి.. వాళ్లు తెలంగాణ సమాజానికి పట్టిన చెదలు లాంటివారు.. వాళ్లు తెలంగాణ సమాజం బాగు కోరుకోరు.. వాళ్లు మళ్లీ వస్తే ఉస్మానియా యూనివర్సిటీని ఉండనివ్వరు.. మీ చదువుకు ఏం కావాలో అడగండి.. ఉస్మానియా యూనివర్సిటీని అభివృద్ధి చేసే బాధ్యత నాది అని సీఎం రేవంత్ తెలిపారు.

## ప్రొ. కోదండరామ్‌ను మళ్లీ ఎమ్మెల్సీ చేస్తాం



ఈ యూనివర్సిటీ–నే అని వివరించారు. మలి దశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంతాచారిది ఉస్మానియా యూనివర్సిటీనే అని తెలిపారు. అలాగే యాదయ్య, ఇషాన్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి తదితరులు రాష్ట్ర సాధనలో భాగంగా సమిధలయ్యారని పేర్కొన్నారు. ఎంతో మంది మేధావులను అందించిన ఘనత ఉస్మానియా యూనివర్సిటీదన్నారు. గత పదేళ్ల పాలనలో ఉస్మానియా యూనివర్సిటీని నిర్వీర్యం చేసే కుట్ర జరిగిందంటూ మండిపడ్డారు. ఉస్మానియా యూనివర్సిటీకి పూర్వ వైభవం తీసుకురావాలని తాము ఆలోచన చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలోని యూనివర్సిటీలకు వీసీలను నియమించామని గుర్తు చేశారు. చదువుకుని చైతన్యం ఉన్న వారిని వీసీలుగా నియమించామని వివరించారు. అనంతరం క్యాంపస్‌లోని ఠాగూర్ ఆడిటోరియంలో విద్యార్థులను ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరామ్,అమీర్ అలీఖాన్ సభ్యత్వాన్ని సుప్రీంకోర్టు ఇటీవల రద్దు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు తీరిన తర్వాత.. వీరిద్దరిని గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా నియమించారు. అయితే వీరి నియామకాలపై బీఆర్ఎస్ నేత దాసోజ్ శ్రవణ్, సత్యనారాయణలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీలుగా వీరిద్దరి నియామకాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఈ నేపథ్యంలో మరో 15 రోజుల్లో ప్రొ. కోదండరామ్‌ను ఎమ్మెల్సీని చేసి శాసన మండలికి పంపుతానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# భారత్ అమెరికా రాయబారిగా సెర్గియో గోర్

## భారత్‌తో గిల్లి కజ్జాలు కోరుకుంటున్న ట్రంప్

న్యూఢిల్లీ,ఆగస్ట్25: భారత్‌తో గిల్లి కజ్జాలనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కోరుకుంటున్నారు. సుంకాల పెంపు, వీసాలపై కఠిన నిబంధలను ఇలా ఒక్కో చర్య ట్రంప్ భారత వ్యతిరేకతను చాటాయి. తాజాగా మరో దుందుడుకు చర్యకు పూనుకున్నారు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు భారత్–అమెరికా సంబంధాలను తీవ్రస్థాయిలో దెబ్బతీస్తున్నాయి. తాజాగా అత్యంత వివాదాస్పదమైన వ్యక్తుల్లో ఒకరైన సెర్గియో గోర్‌ను భారత్ అమెరికా రాయబారిగా, దక్షిణ, మధ్య ఆసియాలో పర్యవేక్షకుడిగా నియమించడం దౌత్యవర్గాలను షాక్‌కు గురిచేసింది. ఒకప్పుడు భారత్ తీవ్రంగా వ్యతిరేకించిన పనినే ట్రంప్ బలవంతంగా చేశారు. 38 ఏళ్ల గోర్‌పై ట్రంప్‌నకు విపరీతమైన
నమ్మకం ఉంది. ఇతడు చెప్పిన మీదటే నాసా చీఫ్ నియామకాన్ని చివరి నిమిషంలో మార్చేశారు. 2009లో బరాక్ ఒబామా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో కూడా భారత–పాక్–అఫ్గానిస్థాన్‌ను ఒకే పాలసీ కిందకు తెచ్చేందుకు యత్నించారు. నాడు రిచర్డ్ హోల్‌బ్రూక్‌ను ఈ ప్రాంతం మొత్తానికి ప్రత్యేక రాయబారిగా నియమించారు. అయితే.. నాటి భారత విదేశాంగ మంత్రి ప్రణబ్ ముఖర్జీ దీనిపై అమెరికా రాయబారి డేవిడ్ మల్‌ఫోర్డుకు తమ అభ్యంతరం వ్యక్తంచేశారు. ఈ చర్య భారత్‌కు ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో నాడు బ్రూక్‌ను పాక్–అఫ్గానిస్థాన్‌కు మాత్రమే పరిమితం చేసినట్లు– వికీలీక్స్‌లో బహిర్గతమైన పత్రాల్లో తేలింది. ఇప్పుడు ట్రంప్ భారత్‌కు నచ్చని అటువంటి చర్యే తీసుకొన్నారు.
శ్వేతసౌధంలో ట్రంప్ వ్యక్తిగత కార్యదర్శి హోదాలో అమెరికా ప్రభుత్వంలో ఏకంగా 4,000 నియామకాలు చేశారంటే.. గోర్ పరపతిని అర్థం చేసుకోవచ్చు. మస్క్ దోస్త్ జరేడ్ ఇస్సాక్‌మన్ నాసా చీఫ్‌గా తొలుత ప్రకటించారు. ఆయన నామినేషన్ ఆమోదం కోసం సెనేట్‌కు పంపే సమయంలో మస్క్–ట్రంప్ మధ్య విభేదాలు తీవ్రస్థాయిలో ఉన్నాయి. అదే సమయంలో ఇస్సాక్‌మన్ డెమోక్రాట్లకు ఎన్నికల్లో నిధులు సమకూర్చినట్లు– గోర్ నుంచి అధ్యక్షుడికి సమాచారం వెళ్లింది. దీంతో డోజ్ అధిపతిగా మస్క్ చివరి రోజున.. నాసా చీఫ్ పదవి నుంచి ఇస్సాక్‌మన్ పేరును ట్రంప్ తొలగించారు. ఈ నేపథ్యంలో గోర్‌ను 'పాము'గా అభివర్ణిస్తూ మస్క్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. ఇక సెనెట్‌లో ఆమోదముద్ర పడితే గోర్ భారత్‌కు రావడం ఖాయమవుతుంది. ఇది కూడా అంత ఈజీ ఏమీ కాదు. బైడెన్ ప్రభుత్వం నియమించిన ఎరిక్ గార్సెట్టీకి సెనెట్ ఆమోద ముద్ర వేయడంలో తీవ్ర జాప్యం చేసింది. దీంతో ఆయన చివరి రెండేళ్లు మాత్రమే భారత్‌లో పనిచేశారు. గోర్‌నియామకంపై భారత్‌లో మిశ్రమ స్పందన వస్తోంది. విదేశీ వ్యవహారాల నిపుణుడు, మాజీ దౌత్యవేత్త కన్వల్ సిబల్ స్పందిస్తూ భారత్‌లో నియమించిన దౌత్యవేత్తను దక్షిణ, మధ్య ఆసియాకు ప్రత్యేక దూతగా నియమించడం ఇదే తొలిసారి అన్నారు. పాకిస్థాన్ సహా పొరుగుదేశాలతో



భారత్‌కు ఉన్న సంబంధాలను అతడు గమనిస్తాడన్నది వాస్తవమని పేర్కొన్నారు. అయితే.. ఈ చర్య భారత్, పాకిస్థాన్‌ను ఒకేగాటన కట్టినట్లవుతుందని.. ఇలాంటి అమెరికా వైఖరిని న్యూదిల్లీ గతంలో తీవ్రంగా వ్యతిరేకించిందన్నారు. అంతేకాదు.. ఇక భారత్–అమెరికా సంబంధాల్లో ఇండో–పసిఫిక్ ప్రాధాన్యం కనుమరుగవుతుందని చెప్పారు. మరో మాజీ దౌత్యవేత్త నిరుపమారావ్ కూడా ట్రంప్ ఉద్దేశాలను ప్రశ్నించారు. ఈ నియామకం భారత్–అమెరికా సంబంధాలను దెబ్బతీస్తుందన్నారు. గోర్ దౌత్యవేత్త కాకపోవడం, భారత్, దక్షిణాసియాలో అతడికి అనుభవం లేకపోవడం ఇబ్బందికరమన్నారు. కేవలం వీరవిధేయతే ఏకైక అర్హతన్నారు. అధ్యక్షుడి అజెండాను ముందుకుతీసుకెళ్లడానికే అతడిని నియమించారన్నారు. అది భారత్‌తో సంబంధాలను బలోపేతం చేస్తుందని చెప్పలేమన్నారు. అమెరికా అనుసరించే పాక్–అఫ్గాన్ పాలసీతో భారత్‌ను కూడా కలపడం ఇబ్బందికరమే అని తెలిపారు.
వ్యక్తిగతంగా తనకు అత్యంత సన్నిహితుడైన వ్యక్తిని భారత్‌లో నియమించి ట్రంప్ నుంచి మోదీ ప్రభుత్వానికి బలమైన సంకేతాలు వెళ్లాయని అనుకునేలా చేసతున్నారు. అధ్యక్షుడి నుంచి వచ్చే అభ్యంతరాలు, ఇతర సందేశాలపై భారత్ కూడా తీవ్రంగా పరిగణించి.. చర్చలు జరపాల్సిన అవసరం ఉంటుంది.

## జూబ్లీహిల్స్‌లో మరో ఆక్రమణ తొలగింపు

సత్యనారాయణ హైకోర్టును ఆశ్రయించాడు. కోర్టును కూడా తెచ్చుకున్నాడు. స్టేటస్‌కో ఉంటుండగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. నర్సరీ నడపరాదు. కానీ, అక్కడ అనుమతిలేని పెద్దుల నిర్మాణాలు, నర్సరీ వ్యాపారాన్ని
నిర్వహించారు.జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ– ఈ అవకతవకలపై హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసింది. హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఆదేశాలతో హైడ్రా అధికారులు పూర్తిస్థాయి విచారణ చేపట్టారు. లేఅవుట్ ప్రకారం ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలంగా నిర్ధారించారు. నర్సరీ నడుపుతున్న సత్యనారాయణకు హైడ్రా నోటీసులు ఇచ్చింది. ఈ నోటీసులపై తిరిగి హైకోర్టును ఆశ్రయించిన సత్యనారాయణకు అక్కడ చుక్కెదురైంది. గతంలో ఉన్న స్టేటస్‌కోను కూడా కొట్టేసి.. హైడ్రా తీసుకోబోయే చర్యలకు హైకోర్టు అనుమతినిచ్చిందని హైడ్రా అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో సోమవారం ఉదయం జూబ్లీహిల్స్‌లో కూల్చివేతలను హైడ్రా చేపట్టింది. నర్సరీలో మొక్కలను తరలించుకునేందుకు అవకాశం ఇచ్చి అక్కడ పెద్దలతో పాటు– ఆక్రమణలను తొలగించింది. 2.000 చ.గ.ల స్థలంలో హైడ్రా కాపాడినట్టు– పేర్కొంటూ బోర్డులను హైడ్రా ఏర్పాటు– చేసింది. జూబ్లీహిల్స్ కోఆపరేటవి హౌసింగ్ సొసైటీ– అధ్యక్షుడు రవీంద్రనాథ్‌తో పాటు– పాలక మండలి సభ్యులు సంతోషం వ్యక్తంచేశారు. సుదీర్ఘంగా తాము చేస్తున్న న్యాయ పోరాటం ఫలించిందని వారు పేర్కొన్నారు. రూ. 100 కోట్ల విలువచేసే భూమిని కబ్జాదారుల నుండి విడిపించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో పాటు– జీహెచ్ఎంసి అధికారులకు సొసైటీ– ప్రతినిధులు, పాలకమండలి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జైలు నుంచే పాలన చేస్తామంటే ఎలా

కాపాడేందుకు అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ పత్రాలను రాహుల్ గాంధీ చింపేశారు. ఆ రోజే ఆయన నైతికతతో వ్యవహరిస్తే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదు. ఈ రాజ్యాంగ సవరణపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి ప్రదర్శిస్తోంది. వరుస వైఫల్యాలతో ఆ పార్టీ
ఆలోచనావిధానం మందగించి ఉంటుందని కేంద్రమంత్రి ఎద్దేవా చేశారు. విపక్షాలు ఇప్పటికీ కూడా జైలుకు వెళ్తే సులభంగా ప్రభుత్వాలు ఏర్పాటు చేయగలమని అనుకుంటున్నారు. వారు జైలునే సీఎం, పీఎం అధికారిక నివాసాలుగా మార్చేస్తారు. అప్పుడు డీజీపీ, చీఫ్ సెక్రటరీ, కేబినెట్ సెక్రటరీ వంటి ఉన్నతాధికారులు జైలు నుంచే ఆదేశాలు తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇలాంటి సిద్ధాంతాలను నేను, మా పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. జైలు నుంచే ప్రభుత్వాలను నడిపే పరిస్థితి మన దేశంలో రాకూడదని అమిత్ షా అన్నారు.ప్రధాని గానీ, ముఖ్యమంత్రి గానీ లేదా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఉన్న ఏ నేత అయినా సరే.. ఏదైనా కేసులో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ పొందాలి. లేదంటే తమతమ పదవులకు రాజీనామా చేయాలి. అలా చేయకపోతే.. చట్టమే వారిని తప్పించేలా 130వ రాజ్యాంగ సవరణను తీసుకొస్తున్నాం. చట్టమేదైనా ప్రభుత్వం, ప్రతిపక్షానికి ఒకేలా అమలవుతుంది. ఈ నిబంధన ప్రధాని పదవికి కూడా వర్తించేలా స్వయంగా నరేంద్రమోదీనే దీన్ని సవరణలో చేర్చారు. రాజ్యాంగ సవరణను తీసుకొస్తే దానిపై అభ్యంతరాలు లేవనెత్తే హక్కు అందరికీ ఉంటుంది. అంతేగానీ, పార్లమెంట్‌లో ప్రవేశపెట్టేందుకు కూడా అవకాశం లేకుండా ఆందోళనలు చేస్తే ఎలా అని ప్రతిపక్షాలపై హోంమంత్రి మండిపడ్డారు. ఈ బిల్లు కచ్చితంగా పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు. 130వ రాజ్యాంగ సవరణ బిల్లుపై విపక్షాల ఆరోపణలను అమిత్ షా తీవ్రంగా ఖండించారు.

# ఆర్థిక దివాళా పై ఎన్నాళ్లీ మౌనం !

ఉద్యోగలుకు ఒకటో తారీఖున జీతాలు ఇవ్వడమే ప్రభుత్వ సక్సెస్‌గా భావిస్తున్నారు. పెన్షన్లు ఇవ్వడం, ఇంటింటికీ తిరి రేషన్ కార్డులు, రేషన్ ఇవ్వడం కూడా ఘనతగా భావిస్తున్నారు. గ్రామాల్లో స్థానిక సంస్థలు, అధికారులు, సర్పంచ్, వార్డుమెంటర్లు చేయాల్సిన పనులను మంత్రులు, ముఖ్యమంత్రులు చేపట్టడం సిగ్గుచేటు. అడ్డోగోలుగా కిలో కూపాయికి సన్నబియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు, తల్లికి వందనం, ఆరోగ్యశ్రీలు వంటివన్నీ పెట్టి సమాజాన్ని భ్రష్టు పట్టిస్తున్నారు. ప్రజలను చేతగాని వాళు ్లగా తయారుచేసి, కేవలం ఓట్లు వేసే యంత్రాలుగా మారుస్తున్నారు.దీంతో ఆస్పత్రాలు, స్కూళ్ల అభివృద్ధి లేకుండా పోయింది. రోడ్లు వేయడం లేదు. అభివృద్ధి పనులకు ఖర్చు చేయాల్సిన ప్రజల డబ్బును పాలకులు దుబారాచేసేస్తున్నారు. మోడీ మొదలుకుని చంద్రబాబు,రేవంత్ వరకు ఇదే చేస్తున్నారు. ఇలా ఉచిత పథకాలు రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని దివాళా తీస్తున్నా..ఎవరు కూడా ప్రశ్నించడం లేదు. ఎందుకిలా అని నిలదీయడం లేదు. లబ్ది పొందుతున్న వారు ఎలాగూ ప్రశ్నించరు. ఉచిత పథకాల అమలును ఎంతవరకు విచారించ వచ్చన్న చర్చ జరగాలి. అభివృద్ధి పనులు, మౌలిక వసతులను పక్కనపెట్టి కేవలం ఉచిత పథకాల కోసం డబ్బు ఖర్చుపెట్టడాన్ని మెజార్టీ ప్రజలు తప్పుపడుతున్నారు. ఏది ఉచితం? ఏది ప్రజల అభ్యున్నతి కోసం అమలుచేస్తున్న పథకం అని చెప్పడం నిజంగానే కష్టం. వృత్తిచేసుకునే వారికి అవసరమైతే వారు వ్యాపారాలు చేసుకోవడానికి, పనులు చేసుకోవడానికి బ్యాంకుల ద్వారా ఆర్థిక చేయూతను అందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో పేదరికంలో మగ్గేవారి జీవనోపాధులు ఆ చిన్న పరికరాలపైనే ఆధారపడి ఉంటాయి. అలాంటివి ఇవ్వడంవల్ల వారి జీవితంలో పెద్ద మార్పు కనిపిస్తుంది. అయితే ఆర్థిక పరిస్థితులను తెలుసుకోకుండా అమలు చేసే వాగ్దానాలను అనుమతించకూడదని రాజకీయ పార్టీలు గుర్తించాలి. అలాగే ఉచిత పథకాలు అన్నవి పూర్తిగా ప్రభుత్వాల విచక్షణాధికార పరిధిలోని అంశమని చెప్పడానికి వీల్లేదు. ఏ రాష్ట్రమైనా ఉచిత పథకం అమలు చేస్తుంటే ప్రజలు కూడా వద్దని అనలేరు. ఉచిత పథకాలు అమలు చేయకూడదని కేంద్రం చట్టం చేస్తే..అది చట్టబద్దత కు లోబడి ఉండాల్సి వస్తుంది కనుక జాతీయస్థాయిలో దీనిపై చర్చించాలి. అధికారంలోకి వచ్చిన పార్టీ అమలుచేసే ఉచిత పథకాల గురించి ఆర్థిక సమర్థత కూడా ముఖ్యం. అదేపనిగా అప్పులు చేస్తూ పథకాలు అమలు సమంజ సమా కాదా అన్నదే ముఖ్యం. అప్పుడే అభివృద్ధి అన్నది ముందుకు సాగుతుంది. రేపటి తరం భవిష్యత్ కూడా ముఖ్యమన్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని పథకాలను సమీక్షించాలి. చర్చించాలి. అప్పుడే అభివృద్ధికి నిధుల కనుక ఆ దిశగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేసే సంకల్పంతో ముందుకు సాగాలి. విపక్షాలకు కూడా ఓట్లు కావాలి గనక ప్రశ్నించడం లేదు. ఇక పన్నులు కట్టేవారు కూడా ప్రశ్నించడం లేదు. మేధావులు కూడా నిలదీయడం లేదు. ఇలా అయితే రాజకీయ పార్టీలు ఓట్ల వేటలో చేస్తున్న పథకాలు, పందేరాలతో రాష్ట్రాలు అప్పులో ఊబిలో కూరుకుపోతున్నాయి. వడ్డీలకే వేలకోట్లు తగలేస్తున్నారు. ఇప్పటికే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు దివాళా అంచున ఉన్నాయి. రాజకీయ పార్టీల ఉచిత పథకాల హామీలపై సుప్రీంకోర్టు గతంలోనే కీలక వ్యాఖ్యలు చేసింది. అయినా రాజకీయ పార్టీలు దేశ ఆర్థిక వ్యవస్థను, అభివృద్దిని దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. సరికదా ఇబ్బడిముబ్బడిగా అప్పులు చేసి పథకాలను అమలు చేస్తున్నారు.
పందేరం పథకాలు అన్నీ కూడా ఆర్థిక దివాళాకు హేతువు కాగలదు. ఎపిలో అయితే దానకర్ణుడిలా గత సిఎం జగన్ పథకాలను ప్రకటిండం, నగదు బదిలీలు చేపట్టడం నిత్యకృత్యంగా మార్చుకున్నారు. దీంతో ఎపి అప్పులకప్పగా మారింది. ఇలాంటి
పథకాలకు ఎక్కడో ఒకచోట చెక్ పడాల్సింది. డబ్బులు పంచే పథకాల బదులు అభివృద్ధి పథకాలపై దృష్టి సారించాలి. ఇబ్బడి ముబ్బడిగా డబ్బులను నేరు గా ఓటర్లకు బదిలీ చేసే ప్రక్రియను ఆపకుంటే దేశం ఆర్థికంగా దివాళా తీస్తుంది. అభివృద్ధి కుంటుపడుతుందని గుర్తించాలి. డబ్బులు పంచడమే అభివృద్ధి అంటూ చేస్తున్న ప్రకటనలకు ఇకనైనా చెల్లు చీటీ చెప్పాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీలు, పేదలపేరుతో చేసే పందేరాల విషయంలో సమతుల్యం పాటించాల్సిన అవసరం ఉందని సుప్రీంకోర్టు గతంలోనే అభిప్రాయపడింది. మనమంతా అత్యున్నత న్యాయస్థానానికి గౌరవం ఇవ్వాలి. ప్రజాస్వామ్య దేశంలో ఒక అంశంపై చర్చించి చివరకు నిర్ణయం తీసుకోవాల్సింది పార్లమెంటేనని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఆనాటి చీఫ్ జస్టిస్ ఎన్.వి. రమణ పునరుద్ఘాటించిన నేపథ్యంలో దీనిపై పార్లమెంట్ విస్తృతంగా చర్చించాలి. ఏది ఉచితమో ఏది అనుచితమో చర్చించేందుకు విస్తృత ప్రజాభిప్రాయం సేకరించాలి. గ్రామస్థాయి వరకు వివిధ రాజకీయ పార్టీలు చేస్తున్న పందేరాలపై చర్చ చేయాలి. ప్రజలు కూడా నిర్భయంగా చర్చించాలి. రాజకీయ పార్టీలు, మేధావులు, ప్రజలు, ఆర్థిక నిపుణలు ఎవరికి వారు తమ స్థాయిలో చర్చించి ఏది ఉచితమో..ఏది అనుచితమో..ఏది అవసరమో అన్నది చర్చచేయాలి. విపక్షాలు కూడా ఉచితాలను ప్రకటించి ఓట్లు పొందాలన్న కక్కుర్తిలో పడి ఏదిపడితే అదే అన్నట్లుగా హామీలు గుప్పిస్తున్నారు. ఉచితాలు ఎంతవకు అవసరమో అన్నది ప్రజలే సరైన నిర్ణయం తీసుకోవాలి. ఉచితంగా డబ్బులు అందుతున్నాయి గదా అనుకుంటే..పన్నుల రూపంలో మన జేబులు దోచేస్తున్న తీరును గుర్తించడం లేదు. తాము కష్టపడి పన్నుల రూపంలో కడుతున్న డబ్బులను ఉచితం పేరుతో ఇష్టానుసారంగా పంచిపెడుతూ రాజకీయ లబ్ది పొందుతున్న పార్టీలను దూరం పెడితే అసలు సమస్యే రాదు. ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకోకుండా రాజకీయ పార్టీలు అమలు చేసే ఉచిత పథకాలను నియంత్రించేలా కేంద్ర ఎన్నికల సంఘం కూడా ఏదో నిర్ణయం తీసుకోవాలి. చట్టబద్దంగా ఇలాంటి ఉచిత పథకాలపై నియంత్రణకు దిగాలి. లేకుంటే పాలన అంటే పంచడం అన్నదే పనిగా పెట్టుకో గలరు. పార్లమెంటులో చర్చ చేసి ఉచిత పంపకాలపై ఆంక్షలు విధించాలి. దేశ ఆర్థిక పరిస్థితులు, ప్రజల సంక్షేమం గురించి ఆసక్తి ఉన్నవారు వీటిని దృష్టిలో ఉంచుకొని సూచనలు చేయాల్సిన సమయం ఆసన్న మైంది. ఉచిత పథకాలపై దేశవ్యాప్తంగా చర్చ మొదలు పెట్టాల్సి ఉంది. ఈ విషయాల గురించి ప్రస్తావించడం ద్వారా దేశంలో ఓ అవసరమైన చర్చకు ఇప్పుడు నాంది పలకాలి. అయితే చర్చలకు దూరంగా ఉంటున్న మోడీ ప్రభుత్వం ఈ విషయంలోనూ చర్చకు ముందుకు వస్తుందన్న అవకాశం లేదు. కానీ ఇప్పటికీ నిజాయితీగా ఉన్న నేతలు దీనిపై చర్చ చేస్తే మంచిది. పార్లామెంట్ అని చూడకుండా చట్టసభల్లో రాష్ట్రాలు చర్చించాలి. ప్రజల్లో నేతలు చర్చించాలి. తమ డబ్బులను పందేరం చేస్తున్న నేతల తీరుపై రచ్చబండల్లో ప్రజలే చర్చించాలి.

## పర్యావరణ హిత మట్టి గణపతులనే పూజిద్దాం

హైదరాబాద్,ఆగస్ట్25: పర్యావరణానికి హానిచేయని సహజంగా లభించే మట్టి విగ్రహాలతో వినాయకున్ని పూజించి పర్యావరణ పరిరక్షణ లో అందరు బాగస్వాములు కావాలని సమాచార పౌర సంభందాల శాఖ స్పెషల్ కమిషనర్ సి.హెచ్.ప్రియాంక కోరారు. సోమవారం సమాచార శాఖ కార్యాలయంలో ఉద్యోగులకు మట్టి గణపతి విగ్రహాలను స్పెషల్ కమిషనర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, గణేష్ చతుర్థి పది రోజుల పాటు– జరిగే ముఖ్యమైన పండుగ అని పేర్కొన్నారు. రసాయనాలు, పి.ఓ.పి తో తయారు చేసిన గణపతి విగ్రహాలను వాడటం వలన పర్యావరణానికి హాని కలుగుతుందని, పి.ఓ.పి విగ్రహాలకు బదులుగా మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, ఈఒఊ రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, సమాచార శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## లారీ డ్రైవర్ నిర్లక్ష్యం

### బైక్‌పై నుంచి పడి తండ్రీ కూతురు మృతి

చేవెళ్ల,ఆగస్ట్25: సిమెంట్ లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ద్విచక్ర వాహనంపై వెళ్తున్న తండ్రీకుమార్తె మృతి చెందారు. ఈ ఘటన చేవెళ్లలో సోమవారం సాయంత్రం చోటు–చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండలం బీరెల్లి గ్రామానికి చెందిన తాండ్ర రవీందర్(32) కుమార్తె కృ(13) మొయినాబాద్ మండలం తోల్కట్ట గ్రామ శివారులోని గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతోంది. సోమవారం సాయంత్రం కుమార్తెను పాఠశాల నుంచి ఇంటికి బైక్‌పై తీసుకెళ్తుండగా పట్టణ కేంద్రంలోని హైదరాబాద్–బీజాపూర్ రహదారిలో ఓ లారీ వచ్చి తాకింది. దీంతో బైక్‌పై ఉన్న రవీందర్, కుమార్తె కృప లారీ చక్రాల కింద పడిపోయారు. దీంతో రవీందర్ అక్కడికక్కడే మృతి చెందగా.. కొన ఊపిరితో ఉన్న కృపను చేవెళ్ల ఆస్పత్రికి తరలించేలోపే ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# చర్లలో విద్యార్థి పోరుబాట యాత్ర ప్రారంభం.

**పోరుబాట యాత్రను ప్రారంభించిన పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ.**
**రెండు యెండ్లుగా కమిషన్ల పేరుతో విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.**
**అబద్దాల పునాదులపై రేవంత్ పాలన**
**విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ ఎప్పుడు చెల్లిస్తారు.**
**జీబు జాత యాత్ర లో. పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ**



**భద్రాద్రి కొత్తగూడెం /చర్ల/ ఆగష్టు 25 /అక్షరం న్యూస్ :**
సంక్షోభంలో ఉన్న ప్రభుత్వ విద్యను గాడిన పెట్టే ఆలోచన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. పి డి యస్ యూ రాష్ట్ర కమిటీ గ్రూప్ లో భాగంగా సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చర్ల మండల కేంద్రంలో విద్యార్థి పోరుబాట యాత్రను వీడియోస్ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ బిగిపిడికిలి జెండాను ఊపి ప్రారంభించారు. అనంతరం చర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి ప్రారంభమైన విద్యార్థి పోరాట యాత్ర ప్రభుత్వ పాఠశాల, గిరిజన బాలికల వసతి గృహం, బాలుర ఆశ్రమ పాఠశాలలను జీబ్ జాత బృందం సందర్శించింది. విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమాలలో పి డి యస్ యూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నేత మునిగెలా శివ ప్ర శాంత్ అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడారు. కెసిఆర్ మాదిరిగానే నేడు రేవంత్ రెడ్డి కూడా అబద్ధాల పునాదులపై పాలన కొనసాగిస్తున్నాడని అన్నారు. ప్రభుత్వ విద్యా సంక్షేమాన్ని మరిచి తన రాజకీయ మైలేజ్ మార్క్ కోసమే కొత్త విద్యా విధాన రూపకల్పన చేశారని. అందులో భాగంగానే న్యూ ఇండియా ఇంటర్నేషనల్ పాఠశాలలు, స్పోర్ట్స్ యూనివర్సిటీ,స్కిల్ యూనివర్సిటీల పేరుతో ఒక్కొక్క పాఠశాలకు 200 కోట్లు కేటాయించామని రెండేళ్లు అయినా ఒక్క పునాదిరాయి కూడా వేయలేదని వారు విమర్శించారు. రాష్ట్రంలో విద్య కమిషన్ ఏర్పాటు పేరుతో రెండు సంవత్సరాలుగా ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేసి విద్యా కమిషన్ సూచించిన ఏ ఒక్క అంశాన్ని కూడా పరిష్కరించలేదని వారు తెలిపారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లేకపోయినా, ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని సూచించిన, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించిన ఏ ఒక్కటి కూడా పట్టింపు లేకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగుతుందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ లను సుమారు పది లక్షల మంది విద్యార్థులకు 8600 కోట్ల రూపాయలు బకాయిలు నేటికీ చెల్లించకపోవడం అసమర్థ ప్రభుత్వానికి నిదర్శనం అనేవారు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పాఠశాలలో మరుగుదొడ్ల సమస్యను విద్యార్థులు ఎదుర్కొంటున్నారని కంప్యూటర్లు లేని పాఠశాలలు అనేకం ఉన్నాయని, 5000 పాఠశాలలో విద్యార్థి నేలకు టాయిలెట్ సౌకర్యం లేదని అంటే కాంగ్రెస్ ప్రభుత్వం సిగ్గుపడాలని వారు విమర్శించారు. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు మెనూ అమలు కావడం లేదని ప్రస్తుత ధర కనుగుణంగా మెనూ చార్జీలు రూపొందించలేకపోవడం అదేవిధంగా విద్యార్థులకు అందించే ఆహారానికి తగిన ప్రాతిపదికన కిరాణా సప్లై లేదని వారు తెలిపారు. తక్షణమే నూతన గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలని వారు డిమాండ్ చేశారు.

జీబు జాత డిమాండ్స్ చర్ల మండల విద్యా సంస్థల సందర్శన. చర్ల మండల కేంద్రంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి. బీసీ జనరల్ హాస్టలకి సొంత భవనం నిర్మించాలి. ఎస్టి బాలికల ఆశ్రమ పాఠశాలకు మరమ్మతులు చేయాలి లేదా నూతన భవనాన్ని నిర్మించాలి. ఈ కార్యక్రమంలో విద్యార్థి పోరు బాట యాత్ర బృందం సభ్యులు బి.సాయి రామ్ చరణ్,శ్రావణి, విష్ణు,సంధ్య,భార్గవి,పవన్ కళ్యాణ్,లోకేష్,తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

## సంబంధిత అధికారులు మరియు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించి వినాయక చవితి పండుగ జరుపుకోవాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రీనాలి శ్రేష్ట





**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 25 /అక్షరం న్యూస్ :**
పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వినాయక భక్త మండలి ఉత్సవ కమిటీ సభ్యులు మరియు వివిధ శాఖల అధికారులతో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహణ తీరుపై ఆయన శాఖల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచనల మేరకు గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అధికారులకు ఆదేశించారు. అన్ని గణేష్ మండపాల నిర్వాహకులు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అధికారులకు అందించాలని అన్నారు. మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులకు సూచనలు సలహాలు అందించాలని, గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ప్రశాంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, భక్తమండలి సభ్యులు మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలపై విద్యుత్ అధికారులు మండపాల్లో తనిఖీలు నిర్వహించాలని అన్నారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని, మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని, ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. అధికారులందరూ గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళికలు రూపొందించుకోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని సూచించారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని, వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని, ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లుచేయాలని పోలీస్ శాఖ వారికి సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని, అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అధికారులకు సహకరించాలని అన్నారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని అన్నారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాలకు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని, వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని, పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. భద్రాచలంలోని స్వచ్ఛంద సంస్థలు ఉచిత మట్టిగణపతులు పంపిణీ చేయనున్నారని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్, ఈవో ఎస్ ఎస్ ఆర్ డి అజయ్ కుమార్, ఎడి ఫిషరీస్ ఇంతియాజ్ ఖాన్, డి ఈ ఆర్ అండ్ బి హరిలాల్, ఎం వి ఐ పుల్లయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ చైతన్య, తాసిల్దార్ ధనియాల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నారాయణ మరియు వివిధ మండలాల తాసిల్దార్ లో ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్య కొరకు - విద్యార్థికి బరోసా.

## ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ చేతుల మీదుగా పేద విద్యార్థికి 25 వేలు ఆర్థిక సాయం
## మదర్ తెరిసా చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /ఆగష్టు 25 /అక్షరం న్యూస్ :**
పట్టణం లోని ఆదర్శనగర్ కాలనీకి చెందిన పేద విద్యార్థిని గుండిపూడి ఛార్మిల భద్రాచల పట్టణంలోని లిటిల్ ఫ్లవర్స్ జూనియర్ కళాశాలలో బైపిసి రెండవ సంవత్సరం చదువుతుంది. బాగా చదువుకోవాలన్న ఆకాంక్ష తపన ఉన్నా కూడా ఆర్థిక పరిస్థితి బాగోలేక చదువు కష్టంగా మారింది. గత కొంతకాలంగా తల్లిదండ్రుల యొక్క ఆరోగ్యం బాగోలేక ఆర్థికంగా ఇబ్బంది పడుతుండటంతో విద్యార్థి యొక్క చదువు కష్టంగా మారడంతో పేద విద్యార్థి చదువు కోసం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
భద్రాచలం ఎఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐ పి ఎస్ చేతుల మీదుగా పేద విద్యార్థినికి 25000/- వేల రూపాయలు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా ఎఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న పేద విద్యార్థినికి నేనున్నానంటూ ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన ట్రస్ట్ నిర్వాహకులను అభినందించారు.
అలాగే పేద విద్యార్థిని ఉద్దేశించి %ూూ% విక్రాంత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఇష్టంతో కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నతమైన స్థాయిలో ఉండాలని కోరారు. విద్యుత్ తోనే విద్యార్థినికి బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. బాగా కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆకాంక్ష డాక్టర్ అవ్వాలనే ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. అలాగే పేద విద్యార్థిని చదువుకోసం 25000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఎస్ యల్ బి టి పెయింట్స్ యజమానులు సెట్టి. వేణు రాజ్, వి .వి. సూర్య తేజ లను అభినందించారు. అనంతరం ట్రస్ట్ వ్యవస్థాపకులు కొప్పుల. మురళి మాట్లాడుతూ పేద విద్యార్థినికి చదువుకోవాలని తపన ఆకాంక్ష ఉండి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పరిస్థితి మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ దృష్టికి రావడంతో గత సంవత్సరం మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థిని దత్తత తీసుకొని మొదటి సంవత్సరంలో చదువుకు సంబంధించిన 25000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. మొదటి సంవత్సరంలో విద్యార్థిని ఛార్మిల కు బై పి సి లో 440 మార్కులకు 415 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను చాటడం జరిగినది. అలాగే రెండవ సంవత్సరం కు కూడా ఆర్థిక సహాయం అందించాలని అడగగానే ముందుకు వచ్చివెంటనే స్పందించి ఎస్ యల్ బి టి పెయింట్స్ వారి సహకారంతో పేద విద్యార్థినికి 25000 వేల రూపాయలు ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువు కోసం అందజేశామని తెలిపారు. విద్యార్థినికి డాక్టర్ అవ్వాలనే ఆకాంక్ష నెరవేరేవరకు విద్యార్థిని చదువు కోసం మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. పేద విద్యార్థిని చదువు కోసం అడగగానే స్పందించి ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించిన అలాగె స్లబట్ ఎస్ యల్ బి టి పెయింట్స్ వారికి ట్రస్ట్ నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరారు. చదువుకు పేదరికం అడ్డు కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెట్టి వేణు రాజ్, వి. వి సూర్య తేజ , అబ్దుల్. ఓఫర్,వసుధ ఫౌండేషన్ నిర్వాహకులు రాజు ట్రస్టు నిర్వాహకులు చోళ ఇన్సూరెన్స్ మేనేజర్ బాలరాజు, సాయికుమార్, బాబాజీ , కోమటిరెడ్డి చైతన్య,జె. నాగరాజు
బూరం నవీన్ , ఎడ్విన్ కిషోర్,
తదితరులు పాల్గొన్నారు..




## భద్రాచలం పట్టణ సమస్యలపై బీజేపీ వినతిపత్రం - కుంజా ధర్మా తీవ్ర విమర్శలు



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 25 /అక్షరం న్యూస్**
: పట్టణంలో ప్రాథమిక వసతుల సమస్యలు తీవ్రమయ్యాయని మండల భారతీయ జనతా పార్టీ తరపున మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు స్థానిక తహసీల్దార్‌కి వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రంలో అశోక్ నగర్ కాలనీ, కొత్త కాలనీ, ఎ యమ్ సి కాలనీ వంటి ప్రాంతాల్లో డ్రైనేజీ సక్రమంగా లేక మురుగునీరు వీధుల్లో నిల్వ అవుతోందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అశోక్ నగర్ కాలనీలో 33 కేవీ విద్యుత్ లైన్ సమస్య వలన తరచూ విద్యుత్ అంతరాయం జరుగుతోందని, విద్యార్థులు, వృద్ధులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అలాగే పలు కాలనీల్లో రోడ్ల మరమ్మత్తులు జరగక దుర్భర పరిస్థితులు నెలకొన్నాయని, శుభ్రత లోపం కారణంగా వ్యాధులు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కుంజా ధర్మా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండేళ్లలో భద్రాచలంలో పేదలకు 7,000 డబుల్ బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేశామని చెప్పినా, కనీసం 300 కూడా నిర్మించలేకపోయింది కాంట్రాక్టర్ల బిల్లుల నిరసనలతో అవినీతి మయమైన పాలనతో ఈ ప్రభుత్వం పూర్తిగా చచ్చుబడిపోయిందని క్షేత్ర స్థాయిలో ఒక్క పథకం కూడా అమలు చేయలేకపోయింది అని తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ నాయకులు ప్రజల సమస్యలు పరిష్కరించే వరకు తమ పోరాటం కొనసాగుతుందని, అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు సిహెచ్ వెంకన్న, పేరం ఉపేందర్, సీనియర్ నాయకులు ములిశెట్టి రాంమోహన్ రావు, ఆవుల సుబ్బారావు,వనమావెంకన్న దేవరపల్లి వెంకటేశ్వర్లు, అల్లాడ సుబ్బారావు, ముత్యాల చంద్రశేఖర్, గార్లపాటి శ్రీనివాస్, లంకా జాన్సీ, పాండురంగా చారి, శేరు శ్రీనువాసు , యువమోర్చ నాయకులు ములిశెట్టి నిఖిల్,అన్నెం సాయి లక్ష్మణ్, అన్నెం హరీష్,ఇజ్జడా గిరీష్. పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ జర్నలిస్టుగా ప్రశంస పత్రం అందుకున్న ఆంధ్ర ప్రభ విలేకరికి ఘన సన్మానం

**-సన్మానించిన సిరిసిల్ల పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యంకార్ శ్రీనివాస్**



**రాజన్న సిరిసిల్ల/ జిల్లా స్టాపర్/ ఆగస్టు 25 (అక్షరం న్యూస్):**
ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఉత్తమ జర్నలిస్టుగా ప్రశంస పత్రం వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా అందుకున్న ఆంధ్రప్రభ పత్రిక సీనియర్ జర్నలిస్ట్ జిల్లా స్టాపర్ కటకం సంతోష్ కుమార్ ను జిల్లా పౌర సంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విలేఖరి వృత్తిలో ప్రభుత్వ అధికారులకు ప్రజలకు మధ్యలో వారధి లాగా ప్రజల సమస్యలను పరిష్కారం చేస్తూ ఆపద్బాంధవుడిలా ఆదుకున్నాడని అవినీతి అక్రమాలను బయటకు తీసి నిర్భయంగా రాశాడని కొనియాడారు. ఈ సన్మాన కార్యక్రమంలో సిరిసిల్ల పౌరసంక్షేమ సమితి అధ్యక్షులు బియ్యం కార్ శ్రీనివాస్ తో పాటు సహాయ కార్యదర్శి కుసుమ గణేష్, కోశాధికారి చిప్ప దేవదాస్ సభ్యులు పోసు రమేష్, చింతకింది సత్యనారాయణ, సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్మన్ ఆడెపు రవీందర్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ సమ్మె కేసు కొట్టివేత



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 25 /అక్షరం న్యూస్ :**
ఆర్టీసీ సంస్థ సంరక్షణ కోసం జరిగిన సమ్మె సందర్భంగా ఆర్టీసీ అవుట్ గేటు వద్ద పోలీసు విధులకు ఆటంకం పరిచారని, 144 సెక్షన్ ను ఉల్లంగించి ప్రదర్శన చేశారని మరియు ఐపీసీ సెక్షన్ 188, 143, 149,341, 353 సెక్షన్ల క్రింద భద్రాచలం పట్టణ పోలీసు వారు 2019 సెప్టెంబర్ 4వ తేదీన సిపిఎం, సిపిఐ తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు ఆర్టీసీ కార్మికులు గడ్డం స్వామి, కే ప్రతాప్, ఎస్ కే అజీమ్, కవిత లపై కేసు నమోదు చేశారు. అనంతరం కోర్టులో పోలీసు వారు చార్జి సీట్ వేసిన తర్వాత కోర్టులో విచారణ ప్రారంభమై ప్రాసిక్యూషన్ వారు కేసును నిరూపించని కారణంగా కేసు కొట్టివేస్తూ ఈరోజు ది 25 -8 -20 25 భద్రాచలం జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీమతి బి భవాని తీర్పు నివ్వడం జరిగింది. ఈ కేసులో సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాస్ మరియు కె రాంబాబు ముద్దాయిల తరపున వాదించడం జరిగింది. సీనియర్ న్యాయవాది కొడాలి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు..


## ప్లాస్టర్ ఆఫ్ పారిస్ గణపతి వద్దు మట్టి గణపతి ముద్దు

**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /ఆగష్టు 25 /అక్షరం న్యూస్ :**



పట్టణంలోని సమాజ సేవకుడు కడాలి నాగరాజు తనయుడు ధీరజ్ వెంకట నాగ సాయి గత ఐదు సంవత్సరముల నుండి చిన్న మట్టి గణపతిని తయారు చేస్తూ పలువురు చేత మన్ననలు పొందుతూ అటు స్కూల్ అధ్యాపక బృందం మరియు తోటి విద్యార్థిని, విద్యార్థులు చే శభాష్ అనిపించుకుంటూ తండ్రి వలె ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ గణపతులు వాడడం వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయని తెలుసుకొని గత ఐదు సంవత్సరాల నుండి మట్టితో చిన్న గణపతిని చేస్తూ అందరిచే ప్రశంసలు అందుకుంటున్నాడు. ఈ సంవత్సరం కూడా పావు అడుగు, అర అడుగు వినాయకుడిని తయారు చేసినాడు. ఇలా ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని అందరికీ చేతులెత్తి నమస్కరిస్తున్నారని అంటున్నాడ

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి







## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం, ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన ప్రతి దరఖాస్తుకు తప్పనిసరిగా సమాధానం అందించాలని, మన పరిధిలో చేయగలిగిన పనిని వెంటనే పూర్తి చేయాలని, మనం చేయలేని పక్షంలో దానికి గల కారణాలను, నిబంధనలను వివరిస్తూ సమాధానం ఇవ్వాలని సూచించారు. బోనకల్ మండలం చిరునోముల గ్రామానికి చెందిన నిమ్మతోట నాగయ్య తనకు నాగార్జునసాగర్ కాలువ బోనకల్ బ్రాంచ్ పరిధిలో 5 సంవత్సరాలు పనిచేసిన అనుభవం ఉందని, ఔట్ సోర్సింగ్ విధానం ద్వారా లష్కర్ గా నియామకం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఇరిగేషన్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేషన్ డీలర్లకు ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు కమీషన్ రాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, డీలర్లకు కమీషన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కు రాస్తూ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దొండపాటి రమేష్ మార్క్ ఫెడ్ ద్వారా ఖరీఫ్ పెసర పంటను కొనుగోలు చేయుటకు ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఎం మార్క్ ఫెడ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామానికి చెందిన ప్రజలు తనికెళ్ళ గ్రామం నుంచి బోడ్యా తండా గ్రామానికి వెళ్లే డొంక రహదారి ఆక్రమణకు గురవుతుందని, డొంక రహదారికి ప్రభుత్వం సర్వే చేసి అభివృద్ధి చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత ఇంజనీరింగ్ అధికారులకు రాస్తూ చర్యలు చేపట్టాలని అన్నారు. ఖమ్మం నగరం గాంధీ చౌక్ కు చెందిన రేపాల వెంకటరావు, నూతన రైల్వే 3వ లైన్ కొరకు తన ఇంటి స్థలం 24 గజాలు తీసుకొని 25 లక్షల నష్టపరిహారం చెల్లించారని, లూప్ లైన్ కొరకు మరో 17 చదరపు గజాలు జూలైలో తీసుకున్నారని, దీనికి నష్టపరిహారం 17 లక్షలు తక్షణమే చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు రాస్తూ రైల్వే శాఖతో సమన్వయం చేస్తూ త్వరగా నష్టపరిహారం చెల్లించేలా చూడాలని అన్నారు.

ఖమ్మం నగరానికి చెందిన యనమందల కృష్ణ బాబు తన కుమారుడు తెలంగాణ సాధన కోసం ఆత్మబలిదానం చేసుకున్నాడని, తన కోడలికి అమరవీరుల కుటుంబానికి అందించే ప్రభుత్వ ఉద్యోగం అందించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిఆర్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనంపై కమిటీ సభ్యులు, అధికారులతో కలెక్టర్ సమీక్ష

**వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ**
**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**వినాయక విగ్రహాల తరలింపు సమయంలో జాగ్రత్తలు పాటించాలి**
**ప్రతి గణేష్ మండపం వద్ద ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలు ఉంచాలి**
**ప్రతి గణేష్ మండపానికి లైన్ మెన్ విద్యుత్ కనెక్షన్ అందిస్తారు**

**ఖమ్మం, ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

వైభవోపేతంగా, ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, వైభవోపేతంగా జరగాలని అన్నారు. వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, నిమజ్జనం పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో మంచి ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. నవరాత్రి వేడుకల సందర్భంగా ఖమ్మం జిల్లాలో ఎక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు.

గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్ గురికాకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్ కాకుండా ఏర్పాట్లు చేయాలని, ప్రశాంత వాతావరణంలో వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు స్వీయ నియంత్రణ పాటించాలని, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని కలెక్టర్ కోరారు. ఖమ్మం జిల్లాలో ఉన్న 7 చోట్ల ఎక్కువ సంఖ్యలో నిమజ్జనం జరిగే ప్రాంతాల వద్ద అవసరమైన బారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, త్రాగునీరు, లైటింగ్ ఇతర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అన్నారు. నిమజ్జనం సందర్భంగా జిల్లాలో ఎక్కడ మద్యం అమ్మడానికి వీలు లేదని, మధ్య నిషేధం కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నిమజ్జనం పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని, 108 వాహనం, పాము తేలు కాటు మందులు అందుబాటులో పెట్టాలని అన్నారు. నిమజ్జన పాయింట్ల వద్ద 3 షిఫ్టుల్లో పారిశుద్ధ్య సిబ్బంది నియమించి పరిశుభ్రత పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లలో అదనపు డ్రైవర్ లు, క్రైయిన్ మరమ్మత్తు చేసే మేకానిక్ లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. నిమజ్జనం రోజు ఉదయం 6 గంటల వరకు క్రెయిన్ లు సిద్దంగా ఉండాలని అన్నారు. విగ్రహాల తరలింపు సమయంలో అడ్డు వచ్చే చెట్టు కొమ్మలను తొలగించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద అవసరమైన మేర గజ ఈతగాళ్ళ ను షిఫ్టుల వారిగా నియమించాలని, స్విమ్మర్స్ తో ముందుగానే చర్చించి వారికి షిఫ్ట వివరాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ మొదలగు ఎమర్జెన్సీ కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ ప్రదర్శించాలని అన్నారు. గణేష్ విగ్రహం నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. నిమజ్జన పాయింట్ లకు అప్రోచ్ రోడ్డు సరిగ్గా ఉండేలా చూడాలని అన్నారు. జిల్లాలో ప్రతి వినాయక విగ్రహం మండపం రిజిస్టర్ కావాలని, ప్రతి విగ్రహం వద్ద చేసే ఏర్పాట్ల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. విగ్రహాల తరలింపుకు అడ్డు వచ్చే ఇంటర్నెట్, కేబుల్ లను సరి చేయాలని అన్నారు. ప్రతి గణేష్ మండపానికి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపానికి విద్యుత్ కనెక్షన్ ను లైన్ మెన్ అందిస్తారని, ప్రజలు ఎవరు అనవసరంగా విద్యుత్ కనెక్షన్ పెట్టబోయి ప్రమాదాలకు గురి కావద్దని కలెక్టర్ కోరారు.



ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ నిమజ్జనం రోజు ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజ సూర్యాస్తమం కంటే ముందే సాయంత్రం 4.00 గంటల ప్రాంతంలో ప్రారంభించాలని ఉత్సవ కమిటీ సభ్యులను కోరారు. నిమజ్జనం విగ్రహం తరలించే వాహనాలు ముందుగా బుక్ చేసుకోవాలని, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ ఫైనల్ చేసుకోవాలన్నారు. వినాయక మండపం సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపు ఉంటే, అబ్కారీ శాఖ అధికారులు వెంటనే కట్టడి చేయాలన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో మండపాలు పెట్టవద్దని కోరారు. మున్సిపల్ కార్పొరేషన్, ఉత్సవ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన సమయంలో రూట్ మ్యాప్ ఫైనల్ చేయాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ వద్ద త్రాగునీటి సరఫరా సమృద్ధిగా అందుబాటులో ఉండాలని అన్నారు. ఆర్టిసి నుంచి డ్రైవర్లు, మెకానిక్ లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశాంత వాతావరణంలో నవరాత్రి ఉత్సవాలు జరపడానికి సంపూర్ణ సహకారం పోలీస్ శాఖ నుంచి అందిస్తామని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ నగరాలు, పట్టణ స్థాయిలో కూడా వినాయక నిమజ్జనం, నవరాత్రి ఉత్సవాలపై రివ్యూ సమావేశం నిర్వహించాలని అన్నారు. మున్సిపాలిటీ స్థాయిలోనే వివిధ శాఖల మధ్య కోఆర్డినేషన్ ఉండాలని అన్నారు. పారిశుధ్య నిర్వహణ, పోలీస్ బందోబస్తు, విద్యుత్ సరఫరా, ఫైర్ సేఫ్టీ చాలా కీలకంగా పరిగణించాలని అన్నారు. అనంతరం తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి మట్టి గణపతి విగ్రహాల పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మ శ్రీ, టీజీ ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసా చారి, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, సహాయ ఎక్సైజ్ పర్యవేక్షకులు వి. వేణుగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా అగ్నిమాపక అధికారి అజయ్ కుమార్, ఇరిగేషన్ అధికారి వెంకట్రామ్, జిల్లా రవాణా అధికారి వెంకట రమణ, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ అనిల్ కుమార్, ఎఫ్.ఆర్.ఓ. నాగేశ్వర రావు, ఈఈ పంచాయతీ రాజ్ యు. మహేష్ బాబు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ రవీందర్, మున్సిపల్ కమీషనర్లు, తహశీల్దార్లు, స్థంభాద్రి గణేష్ ఉత్సవ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ విద్యాసాగర్, కార్యదర్శి జైపాల్ రెడ్డి, కన్వీనర్ ప్రసన్న కృష్ణ, ఉత్సవ కమిటీ సభ్యులు సాయి కిరణ్, అధికారులు, పాల్గొన్నారు.



# రాజీవ్ స్వగృహ ఫ్లాట్ కొరకు రూ. 2 లక్షలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలి..!

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
-8 టవర్‌లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్‌లను రిజిస్టర్ చేసుకునే ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయింపు
-లాటరీ పద్ధతిలో రిజిస్టర్ చేసుకున్న ఉద్యోగులకు ఫ్లాట్‌ల కేటాయింపు
-రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్‌పై సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్‌లో ఫ్లాట్ కొరకు ఆసక్తి గల ఉద్యోగులు ఆగస్టు 30 లోపు 2 లక్షల రూపాయలు చెల్లించి పేరు రిజిస్టర్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.

జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి లతో కలిసి కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్‌పై సోమవారం సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ప్రాజెక్టు 9 ఎకరాల 22 గుంటలలో నిర్మించిన 8 టవర్లలో అసంపూర్తిగా ఉన్న 576 ఫ్లాట్ లను ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో నోటిఫికేషన్ జారీ చేసి సమావేశం నిర్వహించామని, గజం భూమి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. జలజ టౌన్ షిప్‌లో ఉన్న 8 టవర్లు ఉద్యోగులకు లాటరీ పద్ధతిన అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. సొంత ఇళ్ళు కావాలని ఆసక్తి ఉన్న ప్రభుత్వ ఉద్యోగులు ఈ లాటరీలో పాల్గొని తమ కలను నెరవేర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. రివర్ వ్యూతో టవర్స్ బాగా ఉన్నాయని, ఖమ్మం నగరంలో అభివృద్ధి త్వరగా జరిగే ప్రాంతంలో ఈ టవర్లు ఉన్నాయని తెలిపారు. ఖమ్మం దేవరపల్లి జాతీయ రహదారి వల్ల రోడ్డు కనెక్టివిటీ- పెరుగుతుందని, మున్నేరు నదిపై రి-టైనింగ్ వాల్ నిర్మాణంతో వరద ముంపు ఇకపై ఉండదని అన్నారు. టౌన్ షిప్ వద్ద 60 అడుగుల రోడ్డు, జలజ టౌన్ షిప్‌కు అన్ని రకాల అనుమతులు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆసక్తి గలవారు ఫ్లాట్ పొందవచ్చని అన్నారు. రాజీవ్ స్వగృహ సీఈ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ జలజ టౌన్ షిప్ లో 9.22 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్ లలో మొత్తం 576 ఫ్లాట్స్ నిర్మించడం జరిగిందని అన్నారు. చదరపు గజానికి 1150 రూపాయల ధర నిర్ణయించామని అన్నారు. భవన నిర్మాణ నాణ్యతలో ఎటు-వంటి లోపాలు లేవని అన్నారు. జలజ టౌన్ షిప్‌లోని ఫ్లాట్లు- ప్రభుత్వ ఉద్యోగులకు విక్రయించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఆసక్తి గల ఉద్యోగులు ఫ్లాట్ కోసం రెండు లక్షల రూపాయలు చెల్లించి సెప్టెంబర్ 8న జరిగే లాటరీలో పాల్గొన్నాలని అన్నారు. లాటరీ విధానం ద్వారా టౌన్ షిప్ అలాట్ మెంట్ జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ధర చదరపు గజానికి 1150గా నిర్ణయించిందని, మనం కొనుగోలు చేసి మరో 1100 రూపాయలు ఖర్చు చేసుకుంటే అన్ని సౌకర్యాలతో ఇంటి నిర్మాణం పూర్తవుతుందని అన్నారు. టిజిఓ జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ టౌన్ షిప్ లో ఫ్లాట్ కొనుగోలు చేయడం వల్ల జీఎస్టీ చెల్లించాల్సిన అవసరం ఉండదని అన్నారు. ఉద్యోగులకు బ్యాంకర్లు రుణాలు అందించేందుకు కూడా సుముఖంగా ఉన్నారని అన్నారు. ఉద్యోగులు ప్రస్తుతం రెండు లక్షల రూపాయలు చెల్లించి బుక్ చేసుకుంటే తర్వాత మనకు బ్యాంకు రుణాలు దొరుకుతాయని అన్నారు. జలజ టౌన్ షిప్‌లో ఇప్పటి వరకు 76 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, మిగిలిన ఇండ్ల కోసం ఆసక్తి గలవారు రెండు లక్షల రూపాయలు చెల్లించి రిజిస్టర్ చేసుకోవాలని అన్నారు. టిఎన్జిఓ జిల్లా అధ్యక్షులు గుంటు-పల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ అసోసియేషన్, హౌజింగ్ బిల్డింగ్ సొసైటీ-లకు ప్రభుత్వ భూములు ఇవ్వవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల దృష్ట్యా, ఉద్యోగస్తుల సొంత ఇంటి కల నెరవేర్చడం కోసం రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ లో ఉన్న 576 ఫ్లాట్ లను 1150 రూపాయలకు అందించాలని నిర్ణయించామని అన్నారు. మరో 1350 రూపాయలు చదరపు గజానికి చెల్లిస్తే పెండింగ్ నిర్మాణ పనులు పూర్తి చేయడంతో పాటు- ఫ్లాట్ అందించడం జరుగుతుందని అన్నారు. రూ. 28 లక్షలతో ఒక ఫ్లాట్ మనకు వస్తుందని ఆసక్తి గల ఉద్యోగులు త్వరగా తమ పేరు నమోదు చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ క్వార్టర్స్ నోటీస్‌లు వెనక్కి తీసుకోవాలి...

-నివాసం ఉన్న వారికే మార్కెట్ రేట్ ప్రకారం ఇవ్వాలి
-సీపీఎం డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్
-సానుకూలంగా స్పందించిన కమిషనర్...



**ఖమ్మం, ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

నగరం నడిబొడ్డున 43వ డివిజన్ పరిధిలోని రేవతి సెంటర్ మున్సిపల్ క్వార్టర్స్‌కు ఇచ్చిన నోటీ-సులు వెంటనే వెనక్కి తీసుకోవాలని, గత 40 సంవత్సరాలుగా వాటిని నమ్ముకుని అక్కడే నివాసం వున్న వారికి మార్కెట్ రేట్ ప్రకారం స్థానికులకే ఇవ్వాలని కోరుతూ సోమవారం సీపీఎం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ- ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ముందు నిరసన తెలిపి నగర మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి వై. విక్రమ్ మాట్లాడుతూ గతంలో సీపీఎం పార్టీ నేత చిర్రవూరి లక్ష్మీనర్సయ్య పరిపాలన పాలనా కాలంలో ఆనాడు ఖమ్మం టౌన్‌లో మామిళ్ళగూడెం, బోనకల్లు రోడ్, త్రీ టౌన్ డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి నివాసం వద్ద ఇలా పలు చోట్ల మున్సిపల్ అధికారులు, ఉద్యోగస్తులు, పారుశుధ్యం పని చేసే వారికి క్వార్టర్‌లు కట్టించారు అని తెలిపారు. అందులో భాగంగా రేవతి సెంటర్‌లో 140 క్వార్టర్స్ పారుశుద్దం కార్మికుల కోసం కట్టించారు అని తెలిపారు. కాలక్రమంలో చాలా చోట్ల అక్కడే నివాసం వున్న ఉద్యోగస్తులకు స్థలం మార్కెట్ రేట్ ప్రకారం ఇచ్చారు అని తెలిపారు. ఇప్పుడు అకస్మాత్తుగా రేవతి సెంటర్ మున్సిపల్ క్వార్టర్స్‌కు నోటీ-సులు ఇవ్వడంతో రి-టైర్మెంట్ ఉద్యోగస్తులు, ప్రస్తుత ఉద్యోగులు ఆందోళనకు గురయ్యారు అని పేర్కొన్నారు. 40 సంవత్సరాలుగా అక్కడే నివాసం వుండి క్వార్టర్స్ మరమత్తులు కోసం ప్రభుత్వం ఒక్క పైసా ఇవ్వకపోతే వాటినే రిపేర్ చేసుకుని జీవనం సాగిస్తున్నారు అని తెలిపారు. స్థానికులకే క్వార్టర్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 2007వ సంవత్సరంలో ఆనాడు సీపీఎం పార్టీ పరిపాలనా కాలంలో కూడా మాజీ మున్సిపల్ చైర్మన్ సమీనా అఫ్రోజ్ చొరవతో పాలకవర్గంలో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపారు అని గుర్తు చేశారు కార్పొరేషన్ అధికారులు, మేయర్, పాలక పార్టీ నేతలు ఈ సమస్య పట్ల సానుకూలంగా స్పందించాలి అని కోరారు. ఇచ్చిన నోటీ-సులను వెనక్కి తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. మార్కెట్ రేట్ ప్రకారం వాటిని నమ్ముకుని నివాసం వున్న వారికి ప్రభుత్వం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ ఈ సమస్య ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి క్వార్టర్స్ బాధితులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బుర్రి శోభారాణి, నాయకులు సి.హెచ్. భద్రం, ఉపేంద్ర, రెడపంగి శ్రీను, నరసింహారావు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రైలులో ఐఫోన్ చోరీకి పాల్పడిన కానిస్టేబుల్ మరో వ్యక్తి అరెస్ట్.

**ఖమ్మం, ఆగస్టు 25 (అక్షరం న్యూస్)**

రైలులో ప్రయాణిస్తూ ఓ యువతికి చెందిన ఐఫోన్‌ను దొంగిలించిన ఘటనలో ఓ కానిస్టేబుల్ తో సహా మరో వ్యక్తిని అరెస్టు చేసినట్లు- ఖమ్మం జిఆర్పి సిఐ అంజలి తెలిపారు. హైదరాబాద్ మణికొండకు చెందిన బండి ప్రియాంక ఈనెల 23వ తేదీన సింహపురి ఎక్స్ ప్రెస్ రైలులో ప్రయాణిస్తుండగా తన ఐఫోన్ 15ను దొంగిలించ పడిందని, ఇద్దరు వ్యక్తులపై అనుమానం ఉందని డోర్నకల్ జిఆర్పి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ ఘటనపై ఖమ్మం సర్కిల్ లైన్ ఇన్స్‌పెక్టర్ ఎన్. అంజలి ఆధ్వర్యంలో డోర్నకల్ ఎస్సై విచారణ చేపట్టి ఐఫోన్15 చోరీకి పాల్పడిన రాచకొండ కమిషనరేట్ నందు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న ఎరమడి రవీందర్, ఇతని బావమరిది మేకల నాగసాయిలను అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో వీరు ఇరువురు చోరీకి పాల్పడినట్లు- అంగీకరించడంతో సోమవారం వీరిని అరెస్ట్ చేసి కోర్టుకు రిమాండ్ తరలించినట్లు- సీఐ అంజలి తెలిపారు.

# పారిశుద్ధ్యంపై అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా

## దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలి -పారిశుద్ధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి

## ప్రజల ప్రాణాలను లెక్కచేయని మున్సిపల్ అధికారులు - సిపిఐ డిమాండ్

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 25/అక్షరం న్యూస్ :** పారిశుద్ధ్య పనులను చేయకుండా ప్రజల ప్రాణాలను లెక్కచేయకుండా మున్సిపల్ అధికారులు చెలగాటమాడుతున్నారని సిపిఐ మండల కన్వీనర్ చొప్పరి శేఖర్, సిపిఐ మండల నాయకులు, ఏఐటియుసి మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట పారిశుధ్యం పై అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా చొప్పరి శేఖర్, మంద భాస్కర్ మాట్లాడుతూ కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పడితే అభివృద్ధి జరుగుతుందని ప్రజల ఆశ పడితే అవి అడియాసలు అయ్యాయని అన్నారు. మున్సిపల్ గా ఏర్పడినప్పటి నుంచి సమస్యలు విలాయతాండవం చేస్తున్నాయన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించిన నిధులు ఏమయ్యాయి అని ప్రశ్నించారు. వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సూచనలు, ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఆదేశాలను బేఖాతరు చేస్తూ కేసముద్రం మున్సిపాలిటీ విలీన గ్రామాల్లో అందుకు విరుద్ధంగా మున్సిపాలిటీ వ్యవహరిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాదాపు నెల క్రితం పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, దోమల నివారణకై ఫాగింగ్ చేయించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో వార్డు ఆఫీసర్ కు మెమోరాండం ద్వారా విన్నవించిన నేటికీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని విమర్శించారు. ప్రజా సమస్యలపై స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు.వర్షాకాలం నేపథ్యంలో దోమలు స్వైర విహారం చేస్తూ, రాత్రనకా పగలనకా కంటిమీద కునుకు లేకుండా దోమలు చేస్తున్నాయని అన్నారు. దోమల వల్ల ప్రజలు విష జ్వరాలు, వ్యాధులకు గురవుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఉంటూ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. వీధిలైట్లు లేక రాత్రి వేళల్లో విష పురుగులు సంచరించడం వల్ల బయటకు వెళ్లాలంటే ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. రక్షిత మంచినీటి పథకం ద్వారా శుద్ధమైన నీటిని ప్రజలకు అందించాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాటర్ ట్యాంకులు శుభ్రం చేయకపోవడం వలన నాచు పెరిగి మురికి నీరు రావడంతో ప్రజలు గజ్జి, గుర్తె ఇబ్బంది పడుతున్నారన్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు స్పందించి కంటిమీద కునుకు లేకుండా చేస్తున్న దోమల నివారణకై ఫాగింగ్ చేపట్టాలని, వాటర్ ట్యాంకర్ ను శుభ్రపరచాలని, పారిశుధ్యం పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు కాసు సాయి చరణ్, ఎస్ కే ఇమామ్, వడ్డెబోయిన లక్ష్మీనరసయ్య, భూక్య శ్రీను, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.




## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు

### తాళ్ళపూసపల్లిలో తండ్రి అంతిమయాత్రలో ముగ్గురు కుమార్తెలు



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 25/అక్షరం న్యూస్ :-**

తాళ్లపూసపల్లి లో అనారోగ్యంతో మృతిచెందిన తండ్రికి కుమార్తె తలకొరివి పెట్టిన ఘటన సోమ వారం తాళ్ళపూసపల్లిలో జరిగింది. గ్రామానికి చెందిన తుళ్ళ ఐలయ్య (60) అనారోగ్యంతో మృతిచెం దారు. ఆయనకు భార్య పూలమ్మ, ముగ్గురు కుమార్తెలు మహేశ్వరి ,స్రవంతి, ప్రియాంక లు ఉన్నా రు.ఆ ముగ్గురి కుమార్తెలకు పెళ్లిలు అయ్యాయి. కుమారుడు లేకపో వడంతో పెద్ద కుమార్తె మహేశ్వరి తండ్రికి తలకొరివి పెట్టి అంత్యక్రియలు నిర్వహించింది.

## అర్జీల పరిష్కారం సత్వరమే పూర్తి చేయాలి

### .... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష





**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 25 అక్షరం న్యూస్**
అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.ధర్మారం మండలం ఖిలావనపర్తి గ్రామానికి చెందిన ఎం.కవిత తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పిడి హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ముత్తారం మండలం పోతారం గ్రామానికి చెందిన గడ్డం పుష్పలత గ్రామ శివారు లోని 59వ సర్వే నెంబర్ లో ఉన్న ప్రభుత్వ భూమి తన కబ్జాలో ఉందని, తనకు పట్టా ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అర్హత మేరకు పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాలు వాడండి

### పర్యావరణాన్ని కాపాడండి

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 25/అక్షరం న్యూస్ :-**






రాబోయే వినాయక చవితి సందర్భంగా ప్రజలు మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను మాత్రమే ఉపయోగించాలని జనవిజ్ఞాన వేదిక కేసముద్రం మండల అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్,ప్రధాన కార్యదర్శి బండారు నరేందర్ గౌడ్ పిలుపునిచ్చారు.వారు విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ %-% "ప్రతి సంవత్సరం వినాయక చవితి అనంతరం ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ( పిఓపి ) విగ్రహాలను నదులు, చెరువులు,కాలువల్లో నిమజ్జనం చేయడం వలన నీటి కాలుష్యం తీవ్రంగా పెరుగుతోంది.ఆ విగ్రహాల్లో వాడే కెమికల్ రంగులు నీటిని కలుషితం చేసి,చేపలు మరియు జలచరాల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తున్నాయి.చివరికి ఇది మనిషి ఆరోగ్యానికే హానికరమవుతోంది" అని ఆందోళన వ్యక్తం చేశారు.ఇదే సమయంలో మట్టితో తయారు చేసిన విగ్రహాల ప్రాముఖ్యతను వివరించారు. మట్టి విగ్రహాలు నీటిలో కరిగిపోవడం వలన పర్యావరణానికి ఎటువంటి నష్టం కలగదని,మట్టి తిరిగి నేలలో కలిసిపోయి భూమి సారాన్ని పెంచుతుందని తెలిపారు.గ్రామీణ కళాకారులను ప్రోత్సహించడంలో కూడా ఇది ఉపయోగకరమని,స్థానిక కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మట్టి విగ్రహాల వాడకం సహకరిస్తుందని అన్నారు.ప్రజలందరూ పర్యావరణ హిత దృక్పథంతో ముందుకు వచ్చి మట్టి విగ్రహాలను మాత్రమే వినియోగించాలనీ,శుభ్రమైన వాతావరణాన్ని భవిష్యత్తు తరాలకు అందించడంలో భాగస్వాములు కావాలని జనవిజ్ఞాన వేదిక నాయకులు పిలుపునిచ్చారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం..

## మట్టి గణపతిని పూజిద్దాం..



**మహబూబాబాద్/కేసముద్రం/ఆగస్టు 25/అక్షరం న్యూస్:-**
కేసముద్రం మున్సిపాలిటీ కేసముద్రం విలేజ్ లో బస్టాండ్ సెంటర్ పర్యావరణాన్ని కాపాడుకుందాం మట్టి గణపతిని పూజిద్దాం అనే సంకల్పంతో శ్రీ మట్టి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సభ్యుడు అయిన ఉట్కూరి రాజు 1990 సం"లో మట్టి గణపతిని తాను స్వయంగా తయారు చేయడం మొదలుపెట్టాడు 2025 సంవత్సరం నాటికి 35 సంవత్సరాలు కావస్తున్నదని. అని చెప్పుకొచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి గణపతిని తయారు చేయడం నాకు ఎంతో సంతోషంగా ఉంది ప్రతి ఏడాది ఉత్సవ కమిటీలో పాల్గొన్నవారు మట్టి గణపతిని ఆశీస్సులతో దాదాపు సగం మంది పైన రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం ఉద్యోగాలను సాధించారు.అంతేకాకుండా సంతానంలో అయిన వ్యాపార రంగంలో అయిన ప్రతి ఒక్క సంస్థలో రాణిస్తున్నారని ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తున్నారు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు ఉట్కూరి రాజు, ఉట్కూరి రవిశంకర్, ఉట్కూరు యాదగిరి, కీర్తి సుధాకర్, సుంకరబోయిన నవీన్, సుంకర బోయిన ప్రవీణ్, కదిర శ్రీధర్, కత్తెరసాల వెంకన్న, పబ్బాతి దామోదర్, ఉట్కూరి స్నేహన్స్ తదితరులు ఉన్నారు..

## ఇది జనహిత యాత్ర కాదు ప్రజా గోష యాత్ర

### - జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు

**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 25 (అక్షరం న్యూస్)**




మానకొండూర్ మండలకేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో జనహిత యాత్రలో బిఆర్ఎస్ పార్టీపై కాంగ్రెస్ నేతలు చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ ..యాత్ర అంటే నిర్విరామంగా జరుగుతూనే ఉండాలని ఊర్లో చేసేదాన్ని ఎన్నికల ర్యాలీ అంటారని దీనికి మీనాక్షి నటరాజన్ ను రప్పించడం డ్రామా అంటూ ఎద్దేవా చేశారు.యాత్రలో మీనాక్షీ నటరాజన్ ప్రజాసమస్యలను తెలుకుంటారని మంత్రి పొన్నం తెలుపగా 6 నిముషాలు మాట్లాడితు సోనియా గాంధీ, రాహుల్ గాంధీని పొగడడానికే సరిపోయిందనీ ఇగ సమస్యలు తెలుసుకున్నదెప్పుడో చెప్పాలన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ అరాచకాలను యాత్రలో బయటపెడుతారేమోనన్న ఆలోచనతో గులాబి రంగు కనబడితే కాంగ్రెస్ వాళ్ళకు గుండె జల్లుమనే బిఆర్ఎస్ నాయకులను అరెస్టులు చేయించారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యమంత్రి ఉండగా నటరాజన్ పాదయాత్ర చేయడమేంటని ఆమే ముందుపెట్టి అధిష్టానం ఆడిస్తున్న నటకమేనంటూ ఆరోపించారు. ముఖ్యమంత్రి కుర్చికోసం గుంట నక్కల్లా ఎదురు చూసే కాంగ్రెస్ నేతలు ఇచ్చిన 420 హామీలు ఒక్కటి కూడా నెరవేర్చకుండా దొంగ యాత్రను నిర్వహిస్తూ ప్రజలను ఇబ్బందులు పెడుతుండగా యాత్రలో అధికారుల ఆర్భాటం ఏంటని ప్రశ్నించారు. కాంగ్రెస్ శ్రేణులు దుష్ప్రచారం చేస్తున్న కాళేశ్వరం లక్ష్మీ పంపు హౌస్ నుండి మానేరు నిండుతున్నదన్న విషయాన్ని నటరాజన్ ఎందుకు గమనించలేదని,రాష్ట్రంలో యూరియా సంక్షోభంపై యాత్రలో ఎందుకు ప్రస్తావించలేదని ప్రశ్నించారు.బిజెపి, కాంగ్రెస్ ఆడుతున్న ఆటలో రైతులు అన్యాయానికి గురవుతున్నారని, రైతులపై చిత్తశుద్ధి ఉంటే డిల్లీలోని ప్రధానమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ఇండ్ల ముందు యాత్ర చేయాలనీ సూచించారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతకు యాత్ర అట్టర్ ఫ్లాప్ అయింది కాబట్టి వరంగల్ లో జరిగే యాత్రలో ముక్కు భూమికి రాసి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ యాత్ర పేరుతో కేసిఆర్,కేటిఆర్ పై కాంగ్రెస్ నేతలు నోరు జారుతున్నారని నోరు అదుపులో పెట్టుకోకపోతే బాగుండదంటూ కాంగ్రెస్ నేతలను హెచ్చరించారు.కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పొన్నం అనీల్ గౌడ్, తాళ్ళపెల్లి శేఖర్ గౌడ్, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,రామంచ గోపాల్ రెడ్డి,గుర్రం కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుని దిష్టి బొమ్మ దహనం..



**కరీంనగర్, తిమ్మాపూర్ ఆగష్టు 25 (అక్షరం న్యూస్)**
తిమ్మాపూర్ మండలంకేంద్రంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ పైనే కాక బీజేపీ కార్యకర్తలు బిచ్చగాళ్లంటూ వ్యాఖ్యలు చేసిన పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ దిష్టిబొమ్మను సోమవారం బిజెపి శ్రేణులు దహనం చేశారు.స్థానిక ఎస్సై శ్రీకాంత్ గౌడ్ అక్కడకి చేరుకుని దిష్టి బొమ్మను దహనం చేయకుండా అడ్డుకున్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఈసీ మెంబర్ బూట్ల శ్రీనివాస్,బీజేవైఎం మండల అధ్యక్షుడు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్,అన్నాడి రమణారెడ్డి, రామిడి మహేందర్ రెడ్డి, సుద్దాల సతీష్,బుడిగే మహేష్ గౌడ్,కామెర వినయ్,కామర పవన్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ డీలర్ల సమస్యలపైన కలెక్టర్‌కు వినతి పత్రం



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 25 అక్షరం న్యూస్**
రాష్ట్ర రేషన్ డీలర్లకు ఎప్రిల్ నుండి ఆగస్ట్ వరకు 5 నెలల కమీషన్ డబ్బులు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా కమీషన్ డబ్బులు వెంటనే ఇప్పించవలసిందిగా కోరుతూ, ఏ నెల కమీషన్ ఆ నెలలోనే చెల్లించగలరని...కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ డీలర్ల కొరకు మానిఫెస్టో లో పెట్టిన రూ. 5000 రూ.ల గౌరవ వేతనం, మరియు కమీషన్ పెంపు ను వెంటనే ప్రకటించాలని కోరుతూ మా ఆవేదనను ప్రభుత్వానికి తెలుపుట కొరకై సెప్టెంబర్ 5 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఒక్క రోజు రేషన్ షాప్ లను బంద్ చేయాలని తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు గౌరవ రాష్ట్ర సివిల్ సప్లయ్ కమీషనర్ గారికి జ్ఞిపణ పత్రం సమర్పించి ఇచ్చిన పిలుపు మేరకు బంద్ పాటిస్తున్న విషయం గురించి పెద్దపెల్లి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. సంబందిత కాపీలను మీడియా కు ఇవ్వడం జరిగింది.కార్యక్రమం లో అన్ని మండలాల అధ్యక్షులు ప్రదాన కార్యదర్శులు,జిల్లా మండలాల ప్రతినిథులు మరియు డీలర్లు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది. మద్దెల నరసయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి,పెద్దపల్లి మండల అధ్యక్షులు శంకర్ ఎలిగేడు మండల అధ్యక్షులు రాజన్న ధర్మారం మండల అధ్యక్షులు తిరుపతి గౌడ్ పాలకుర్తి మండల అధ్యక్షులు ప్రభంజన్ రెడ్డి మరియు సుల్తానాబాద్ మండల డీలర్లు ఎలిగేడు మండల మహిళా సోదరులు అంతర్గా మండల్ డీలర్స్ గోదావరిఖని డీలర్స్ మంతిని డీలర్స్అన్ని మండలాల అధ్యక్షులు ముఖ్యమైన డీలర్లు పాల్గొనడం జరిగినది.

# యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలి
## 3వ టౌన్ సీఐ శివప్రసాద్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 25 ఆగస్టు/ అక్షరం న్యూస్:**
కొత్తగూడెం యువకులు వ్యసనాలకు దూరంగా ఉండాలని పట్టణ 3వ టౌన్ సిఐ కె. శివప్రసాద్ అన్నారు.పట్టణంలో పవర్ హౌస్ జిమ్ నిర్వాహకులు,కోచ్ షమీఉద్దీన్ జిమ్ ప్రారంభించి 10వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శివప్రసాద్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా సక్రమమైన మార్గంలో వెళ్తూ తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని,ప్రతీ రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం ద్వారా దృఢంగా,ఆరోగ్యంగా ఉంటారన్నారు.మనం ఏదైతే లక్ష్యం నిర్దేశించుకుంటామో దాని ఫలితం కోసం మనమే కష్టపడాలని ప్రతీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుందన్నారు. ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యం పెట్టుకొని ఆ లక్ష్యం కోసం 365 రోజులు నిరంతరం సాధన చేయాలని, సాధన చేస్తే సాధ్యం కానిదంటూ ఏది ఉండదన్నారు.గతంతో పోల్చుకుంటే క్రీడాకారులకు అత్యాధునిక పరికరాలు అందుబాటులోకి వస్తున్నాయని తద్వారా క్రీడాకారులు ఎక్కువ సాధన చేసి రాష్ట్ర స్థాయిలో,జాతీయ స్థాయిలో జిల్లాకు పేరు వచ్చేలా కృషి చేయాలన్నారు.షమీఉద్దీన్ కోచ్ ఎన్నో ఏళ్ళుగా తన శిక్షణలో వందలాది మంది యువతీ,యువకులను రాష్ట్ర,జాతీయ బాడీ బిల్డింగ్,పవర్ లిఫ్టింగ్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారులుగా తీర్చిదిద్దడంలో ఎనలేని కృషి ఉందని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, వై.శివసుబ్రమణ్యం, న్యాయవాది గోపికృష్ణ,మాలోత్ రాజా,ధారా నగేశ్,ఎలక్ట్రికల్ ఏడి రవి,ధర్మేందర్,లారెన్స్‌లి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి
## -అని జిఎం కి మెమొరాండం ఇచ్చిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి
### మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు త్వరగా ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 25 ఆగస్టు /అక్షరం న్యూస్ :**
కొత్తగూడెం ఏరియా గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ ఆధ్వర్యంలో జిఎం షాలెం రాజు నీ కలిసి పలు కార్మిక సమస్యల పై మెమొరాండం ఇచ్చారు,ముఖ్యంగా మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల వారసులకు సుమారు 42మందికి మెడికల్ ఎగ్జామినేషన్ పూర్తి అయి 5 నెలలు గడుస్తున్న వారి వారసులకు ఇంకా నియామక ప్రక్రియను పూర్తి చెయ్యలేదు అని అన్నారు దాని వల్ల 42 కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు అదేవిధంగా వారు ఉద్యోగాల ఉత్తర్వుల కోసం ఎదురుచూస్తున్నారని వారికి వీలైనంత త్వరగా ఉద్యోగ నియామక పత్రాలను అందించాలని డిమాండ్ చేశారు మరియు చిన్న చిన్న కారణాలతో నియామక ప్రక్రియ పూర్తికాని అభ్యర్థులకు కూడా వారి నెలల తరబడి కుటుంబ పోషణకు ఇబ్బందిగా ఉన్నందున వారికి కూడా వీలైనంత త్వరగా న్యాయం చేసి నియామక పత్రాలు అందించాలని కోరుతూ కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కు గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు మెమొరాండం అందించారు,సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చూస్తాను అని జిఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శి గట్టయ్య,సత్తుపల్లి కార్యదర్శి సముద్రాల సుధాకర్, సివిల్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ,జిఎం కార్యాలయం పిట్ కార్యదర్శి సౌజన్య మరియు తాతిదారులు పాల్గొన్నారు.

# సూరీమేని జనార్ధన్ అకాల మరణం
## సిపిఐ పార్టీకి తీరని లోటు
### ఆయన పార్థివ దేహానికి ఎర్ర జెండా కప్పి పూలమాలతో నివాళులర్పించిన సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాష



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 25 ఆగస్టు /అక్షరం న్యూస్:**
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 19వ డివిజన్లోని వనం దాస్ గడ్డ శాఖ వన్ కార్యదర్శి సూరీమేని జనార్ధన్ అకాల మరణం సిపి ఐ పార్టీకి తీరనిలోటని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్ పాషా అన్నారు. బ్రెయిన్ డెడ్ తో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వనందాస్ గడ్డ శాఖా కార్యదర్శి, ఆటో వర్కర్స్ యూనియన్ పట్టణ నాయకులు సూరీమేని జనార్ధన్ మరణ వార్త తెలుసుకున్న సాబీర్ పాష ఆయన పార్థివదేహాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఉన్నందాస్ గడ్డ ప్రాంతం అలాగే సిపిఐ పార్టీకి ఆయన మరణం తీరనిలోటని ఆవేదన వ్యక్తం చేశారు. నేటి ఆకర్షిత రాజకీయాల్లో తాను నమ్మిన పార్టీ సిద్ధాంతం కోసం, ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా ఈ ప్రాంత సిపిఐ నిర్మాణం కోసం ఆయన తుది శ్వాస వరకు సిపిఐ పార్టీ లో ఉండి మరణించారని అన్నారు. ఆయన మరణం పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు సిపిఐ పార్టీ అండగా ఉంటుందని వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం 30 ఆటోలతో ర్యాలీగా వెళ్లి అంతిమ సంస్కారాన్ని నిర్వహించారు. ఆయన పార్థివ దేహాన్ని సందర్శించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య ,జిల్లా కౌన్సిల్ సభ్యులు మునిగడప వెంకటేశ్వర్లు , బుక్య శ్రీనివాస్ మునిగడప పద్మ, రామవరం బ్రాంచ్ కార్యదర్శి మరి గోపి, నాయకులు తుముల శ్రీనివాస్, మండల రాజు, గుత్తుల శ్రీనివాస్, కమల్ సీనియర్ నాయకులు గంటాడు కోటేశ్వరరావు, బయన్న ఈశ్వరయ్య, అజ్మత్ పాషా, ఉన్నందాస్ గడ్డ శాఖ టు కార్యదర్శి ఎస్కే జలీల్, నాయకులు తోగరు నరేంద్ర కుమార్, బానోతు చందర్, గుగులోతు శంకర్ ఏవైఎఫ్ జిల్లా నాయకులు ఖయ్యూం బానోత్ శ్రీనివాస్, దాట్ల శ్రావణ్ మహిళా నాయకురాలు మునిగడప పద్మ, కరిష్మా రత్నకుమారి, మహబూబి,షాహిన్, విజయలక్ష్మి ,భాగ్య, మార్తమ్మ ,కైసర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు పిలుపు మేరకు మెమోరాండం ఇచ్చిన రేషన్ డీలర్లు..



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ బూర్గంపాడు, అక్షరం న్యూస్ /ఆగస్టు 25:**
రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం కొరకు , రాష్ట్ర వ్యాప్తంగా ఐదు నెలలుగా పెండింగ్ లో ఉన్న రేషన్ డీలర్ల కమీషన్ విడుదల కొరకు తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ అధ్యక్షుడు నాయకోటి రాజు పిలుపు మేరకు సోమవారం బూర్గంపాడు మండల రేషన్ డీలర్స్ అధ్యక్షుడు బాణోతు రెడ్యా నాయక్, కార్యదర్శి బాణోతు బాలాజీ ఆధ్వర్యంలో బూర్గంపాడు ఉపతహశీల్దార్ పీ. సమ్మయ్య కు మెమోరండం అందించారు. అనంతరం అధ్యక్షుడు రెడ్యా నాయక్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వ ఉద్యోగికి అయినా ఒక నెల లేద రెండు నెలలు జీతం రాకపోతే కుటుంబ పోషణ ఎంత ఇబ్బంది గా ఉంటుందో మనకందరికీ తెలిసిందే. అలాంటిది ఐదు నెలలుగా కమీషన్ రాకపోవడంతో డీలర్లు అప్పులపాలై జీవిస్తున్నారు. ఈ మధ్య కాలంలో జూన్,జులై, ఆగస్టు మూడు మాసాల కు కలిపి ఒకేసారి బియ్యం పంపిణీ చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించింది, అయినా ఎన్నో వ్యయప్రయాసాలనోర్చి ఉదయం 7 గంటల మొదలు రాత్రి 10 గంటల వరకు బియ్యం పంపిణీ చేశారు. ప్రభుత్వం ఆదేశానుసారం ఏ పనికైన సిద్ధంగా ఉన్నా డీలర్ల సమస్యలు తీర్చకపోవడం సమంజసం కాదని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు నాయకోటి రాజు ఆధ్వర్యంలో డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలు, కమీషన్ పెంపుపై అనేక సార్లు ప్రభుత్వం కు వినతులు ఇవ్వడం, నిరసనలు తెలియజేయడం పరిపాటిగా మారింది. అయినా కూడా డీలర్ల పై ప్రభుత్వం సీతకన్ను వేయడం బాధాకరమని అన్నారు. డీలర్ల కు వచ్చేదే నామమాత్రపు కమీషన్ అది కూడా రెగ్యులర్ గా రాకపోతే ఎలా బ్రతకాలని అన్నారు. ఇది రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రేషన్ డీలర్ల సమస్య. ఇప్పటికైన ప్రభుత్వం రేషన్ డీలర్ల సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు ఆమరణ నిరాహార దీక్షలు చేయడానికి కూడా వెనుకాడబోమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సీనియర్ అసిస్టెంట్ హుస్సేన్ డీలర్లు వెంకటశ్వర్లు, రమేష్, శ్రీను, కే.క్రష్ణాచారి తదితరులు పాల్గొన్నారు..

# జనహిత పాదయాత్రలో రఘునాథపల్లి కాంగ్రెస్ నాయకులు

**జనగామ జిల్లా / రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 25 :**
వర్ధన్నపేట నియోజకవర్గం లోని ఇల్లంద గ్రామంలో టిపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ రెండో విడత జనహితపాదయాత్రలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆదేశానుసారం పాదయాత్రలో రఘునాథపల్లి మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలోజనగామ జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా నాయకులు గాదె మహేందర్ రెడ్డి , మహమ్మద్ ఇబ్రహీం పాషా, పేర్నే రవి కురుమ, కడారి నాగేష్, నామాల బుచ్చయ్య, కడారి రవి, లోనే శ్రవణ్ కుమార్, గంగిడి లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు



## పర్యావరణ పరిరక్షణకు
# మట్టి విగ్రహాలను పూజిద్దాం
### :: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
### మట్టి వినాయక విగ్రహ పోస్టర్ ను ఆవిష్కరించి, మట్టి విగ్రహాలు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 25 అక్షరం న్యూస్**
పర్యావరణ పరిరక్షణ కోసం మనమంతా మట్టి గణపతులను పూజించాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ప్రజలను కోరారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో మట్టి వినాయక విగ్రహా పోస్టర్ ను లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత మనందరి పై ఉందని, మట్టి వినాయకులను పూజించాలని చేసే అవగాహన కార్యక్రమంలో భాగంగా బస్ స్టాప్, జనసంచారం ఎక్కువగా ఉన్న ప్రదేశాలలో వాల్ పోస్టర్లను ప్రదర్శన చేయాలని అన్నారు.కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మట్టి గణపతులను పంపిణీ చేస్తూ పర్యావరణం పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రంగులు ఉపయోగించి తయారు చేసిన గణపతి విగ్రహాల వలన పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని, ఎక్కువ కాలం కరగకుండా నీటిలో ఉండడం వలన నీటిలో ఉన్న స్వచ్ఛత పోతుందని, నీటిలో జీవించే ప్రాణులకు హాని కలుగుతుందని, పర్యావరణాన్ని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని, మట్టి గణపతిని పూజించాలని ఆయన సూచించారు. మట్టి వినాయక విగ్రహాలను పూజించడం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చునని ఆయన వివరించారు. లిఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలకు వినాయక చవితి పండగ శుభాకాంక్షలు తెలిపారు.లిఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రంగా రెడ్డి, ఈఈ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బిక్షపతి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ బండి ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రామరాయని బంగ్లాకు ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )ఆగస్టు 25:**
రఘునాదపల్లి బస్ స్టేషన్ నుండి మండలంలోని రామరాయని బంగ్లా వరకు ఆర్టీసీ బస్సు సర్వీసును జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు సర్వీస్ సేవలను గ్రామస్థులు, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవిగౌడ్, గాదె మహేందర్ రెడ్డి, ఎండి.బామమియా, ఇబ్రహీం పాష, పెర్నే రవి. రామరాయనిబంగ్లా మాజీ సర్పంచ్ బక్క యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు

**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 25/అక్షరం న్యూస్ :**
–కేసముద్రం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద యుపిఎల్ కంపెనీ ఆధ్వర్యంలో పత్తి,వరి,మిర్చి పంటలకు వచ్చే చీడపీడల నివారణకు యుపిఎల్ ఉత్పత్తులు ఏ విధంగా ఉపయోగపడతాయో రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఉత్తర తెలంగాణ బిజినెస్ మేనేజర్ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ యుపిఎల్ కంపెనీ అనేది ఇండియాలో ప్రారంభమై ప్రపంచ దేశాలలో ఐదవ స్థానానికి చేరుకుంది. యుపిఎల్ కంపెనీ ఉత్పత్తులు పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా దోహదం చేస్తూ రైతులకు కూడా ఆరోగ్యరీత్యా నష్టం వాటిల్లదు యుపిఎల్ ఉత్పత్తుల వాడకం ద్వారా రైతులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పిస్తుంది. వీటితోపాటు యుపిఎల్ ఉత్పత్తుల ద్వారా నాణ్యమైన పంటలు పండి అధిక దిగుబడి నిస్తాయని తెలియజేశారు ఈ రైతుల అవగాహన కార్యక్రమంలో ప్రశ్నోత్తరాలు నిర్వహించి చురుకుగా పాల్గొన్న రైతులకు బహుమతులు అందజేశారు. అవగాహన కార్యక్రమం హాజరైన రైతులందరినీ ఆనందింపజేశారు.ఈ కార్యక్రమంలో టెరిటరీ మేనేజర్ చంద్రకాంత్,ఫీల్డ్ ఆఫీసర్ బండి శ్రీనివాస్ రైతు సంఘం నాయకులు నరసింహారెడ్డి,చెన్నారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి ,యాకుబ్ రెడ్డి, నాగయ్య, నరసయ్య, యాదగిరి,యాకన్న, శ్రీనివాస్, రామకృష్ణ,మురళి, ఉప్పలయ్య రైతులు తదితరులు పాల్గొన్నారు





# మదర్ తెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదాన శిబిరం



**పెద్దపల్లి రూరల్ ఆగస్టు 25 అక్షరం న్యూస్**
స్థానిక మదర్ థెరీసా ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం రోజున రక్తదాన శిబిరం జరిగింది. పెద్దపల్లి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్రహ్మకుమారి శ్రీసరియ విశ్వవిద్యాలయం వైబ్రేట్ సొసైటీ లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపెల్లి లైట్ సంయుక్తంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ తడుపునూరి శ్రీనివాస్ రెడ్డి క్రాస్ డిసిప్ట్ చైర్మన్ కావేరి రాజగోపాల్ వైబ్రేట్ సొసైటీ పాముటి శ్రీకాంత్ బ్రహ్మకుమారి పెద్దపల్లి ఇన్చార్జి సిస్టర్ బి కే మనీషా గారు మాట్లాడారుఈరోజు రక్తదాన శిబిరంలో 25 విద్యార్థులు రక్తదానం చేశారు.వక్తలు మాట్లాడుతూ రక్తదానం యొక్క ఉపయోగాలు విద్యార్థులకు తెలియజేశారు రక్తదానం చేయడం వలన వారం రోజుల లో కొత్త రక్తం వస్తుందని తెలియజేశారు.తరచుగా రక్తదానం చేయడం వల్ల ఎన్నో ఉపయోగాలు ఉంటాయని తెలియజేశారు రక్తదానం చేయడం వల్ల రక్తం పలుచగా అవుతుంది అని దాని వలన రక్తపోటు రాకుండా కాపాడుతుంది అని తెలియజేశారు.రక్తదానం చేసిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో రక్తం యొక్క ఆవశ్యకత చాలా ఉంది అని రెడ్ క్రాస్ సొసైటీ వారు తెలియజేశారు ప్రజలు ముందుకు వచ్చి రక్తదానం తరచుగా చేయాలి అని దాని వలన మన ఆరోగ్యం కూడా చాలా బాగుంటుంది అని తెలియజేశారు.

# కేంద్రం పెంచిన వేతనాలను చెల్లించాలని కలెక్టరేట్‌ను ముట్టడించిన ఆశా కార్యకర్తలు

**ఆశాలకు ఫిక్స్ వేతనం పద్దెనిమిది వేలు ఇవ్వాలని**
**వారితోషకాలను తగ్గించే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి**
**కేంద్రం పెంచిన జీతాలు ఇవ్వాలి**
**నాన్ హెల్త్ పనులు చేపించకూడదు**
**టార్గెట్లు, టాస్క్ లు రద్దు చేయాలి**
**సబ్ సెంటర్ డ్యూటీలు చేపించరాదు**
**ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)**
**సిఐటియు జిల్లా కోశాధికారి జి .పద్మ**
**సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 25 ఆగస్టు / అక్షరం న్యూస్**

ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం కలెక్టరేట్ ఆఫీసు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఏవో గారికి ఇవ్వడం జరిగింది. పూణెం ఝాన్సీ అధ్యక్షతన జరిగిన సభలో సిఐటియు జిల్లా కోశాధికారి జి పద్మ ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ మాట్లాడుతూ ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఫిక్స్ వేతనం 18 వేల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేశారన్నారు. రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయడంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. ఒక వైపు ఆశాలకు అదనపు పని భారం మోపుతూ మరోవైపు వేతనాలు పెంచే విషయంలో ఇచ్చిన వాగ్దానం కూడా అమలు చేయకుండా దాటవేస్తు ఇప్పటిదాకా తున్న పారితోషకాన్ని తగ్గించాలనే నిర్ణయం చేయబడడం సరైన న్న తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆశ చలో కమిషనర్ ఆఫీస్ ముట్టడి సందర్భంగా ఆశలకు శిక్షుడి వేతనం 18000 ఇస్తానని మట్టి ఖర్చులు 50 వేలు ఇస్తానని ప్రమాద బీమా 50 లక్షలు ఇస్తానని హామీ ఇచ్చి ఆ హామీ ఇంతవరకు అమలు చేయటం లేదని అన్నారు.పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో ఆశా వర్కర్లకు 62 ఏళ్ల వరకు పని భద్రత కల్పిస్తూ, రిటైర్మెంట్ తర్వాత లక్షా యాభై వేల గ్రాట్యూటీ ఇస్తూ, నూటా ఎనభై రోజుల(6 నెలలు) పాటు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తున్నారన్నారు. మరి మన రాష్ట్రంలో కూడా అదే పని చేస్తున్న ఆశా వర్కర్లకు పై హామీలు ఎందుకు ఇవ్వడం లేదని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్లకు తాను ఇచ్చిన వాగ్దానం ప్రకారం 18 వేల రూపాయల ఫిక్స్ వేతనం ఇవ్వాలని, కేంద్రం పెంచిన జీవిత ఇవ్వాలని పారితోషకాలను తగ్గించే నిర్ణయాన్ని ఉపసంహరి ంచుకో వాలని ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఏఎన్సి, పిఎన్సీ టార్గెట్లను రద్దు చేయాలని సబ్ సెంటర్ పి హెచ్ సి డ్యూటీలు చేయించరాదని స్పుట మీ బాక్సులు మోహించరాదని డిమాండ్ చేశారు. అనంతరం ఆశా ఏవో కు వినతి ప్రభుత్వం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ఆశా జిల్లా కార్యదర్శి దుబ్బ ధనలక్ష్మి సిఐటి జిల్లా ఉపాధ్యక్షులు నబి బాయ కార్యదర్శులు కే సత్య గద్దెల శ్రీనివాస్ ఆశా జిల్లా నాయకులు జయ రుక్మిణి మనీలా సుశీల సుగుణ హైమావతి సుజాత ఉష భారతి భాగ్య తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృద్ధి కోసమే పనుల జాతర

## రూ.4 కోట్ల పనులకు శంకుస్థాపన -స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ జిల్లా/ రఘునాదపల్లి( అక్షరం న్యూస్) ఆగస్టు 25:**

పల్లెల సంపూర్ణాభివృద్ధి కోసమే ప్రభుత్వం పనుల జాతర కార్యక్రమం చేపట్టిందని, పేదలతో పాటు మహిళల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని గబ్బెట, కంచనపల్లి, ఎల్లారెడ్డిగూడెం, కుర్చపల్లి గ్రామాలతో పాటు మండల కేంద్రంలో సుమారు రూ.4 కోట్లతో ఎస్సీ కాలనీలలో సీసీ రోడ్లు, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ పల్లెలు మెరిసేలా.. ఉండేటట్లు ప్రభుత్వం గ్రామగ్రామాన పండుగ వాతావరణం నెలకొల్పడానికి పనుల జాతర కార్యక్రమం చేపట్టిందని, పేద ప్రజల సంక్షేమతో పాటు నియోజకవర్గ సంపూరాభివృద్దే నాకున్న ఎజెండా అని స్పష్టం చేశారు. గత పాలకులు తెలంగాణ వనరులను దోచుకొని జల్సాలు చేసి, జెళ్ళ పాలయ్యారని పరో క్షంగా కేసీఆర్ కుటుంబాన్ని, కాంగ్రెస్ అధికారం చేపట్టిన ఇరువై నెలల్లోనే నియోజకవర్గంలో రూ.900 కోట్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నా, అభివృద్ధిని జీర్ణించుకోలేని పదవులు, పథకాలు, పనులను అమ్ముకొని పలు అవినీతి, ఆక్రమాలకు పాల్పడిన వ్యక్తి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరడగం లేదని ఆరోపించడం ఆయన దివాళ్ళకోరుతనానికి నిదర్శనంగా నిలుస్తుందని పరోకంగా మాజీ ఎమ్మెలే రాజయ్యను విమర్శించారు. పేద ప్రజల ఆకలిని గుర్తించి కొత్త రేషన్ కారులతో పాటు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న దేశంలోనే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, రాష్ట్రంలో తొమ్మిది రోజులలోనే 65 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.9 వేల కోట్లు అం దించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతు oదని అన్నారు. మండలానికి 561 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, మరో 200 ఇండ్లు మంజూరుతో పాటు అసంపూర్తిగా ఉన్న మండల కేంద్రంలోని మహిళా కమ్యూనిటీ హాల్ భవనానికి మరో రూ.10 లక్షలు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, డీఆర్డీవో వసం త, కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసాన్ పల్లి లింగాజి , కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ బొల్లం అజయ్మణికంఠ, మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవిగౌడ్, ఎండి. బాషుమియా, తోటకూరి రమేష్, గాదె మహేందర్ రెడ్డి, నీలం యువరాజ్, పర్మ సిద్దేశ్, అయితా జయరాములు, రాపోలు రామ్మూర్తి, రంగోజు ఈశ్వరయ్య, కొలిపాక మల్లేష్, కడారి రవి, ఎంపిడివో శ్రీనివాసులు. తహసీల్దార్ పణికిషోర్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తును

# క్షుణ్ణంగా పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

**అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 25 ఆగస్టు / అక్షరం న్యూస్:**
ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో కలిసి ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

**గ్రీవెన్స్ లో ఫిర్యాదులు.......**

అశ్వాపురం మండలం కళ్యాణపురం గ్రామానికి చెందిన గుమ్మడి సాగర్ ఇంటర్ వరకు చదివి నిరుద్యోగిగా ఉన్నానని కుటుంబ పోషణ భారంగా ఉన్నదని తనకు ఏదైనా ఒక కార్యాలయంలో అటెండర్ జాబు గాని వాచ్ మెన్ జాబు గాని ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారికి ఎండార్స్ చేశారు. చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామానికి చెందిన తలారి ముత్తయ్య ప్రజాపాలన కార్యక్రమంలో ఉచిత కరెంటు కొరకు గృహ జ్యోతి పథకంకి దరఖాస్తు చేసుకోని ఉన్నానని కానీ నా ఇంటికి కరెంట్ బిల్లు వస్తున్నాదని తనకు గృహ జ్యోతి పథకం కింద ఉచిత కరెంటు మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం చంద్రుగొండ ఎంపీడీవో కి ఎండార్స్ చేశారు..

ఇల్లందు మండలం ఇందిరానగర్ కు చెందిన మహమ్మద్ సాదిక్ గౌస్ నా భర్త 10 సంవత్సరాల క్రితం చనిపోయాడని తన కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగాలేదని తాను తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి రేషన్ కార్డు బెనిఫిట్స్ సరిపోవడం లేదని తన తెల్ల రేషన్ కార్డును అన్నపూర్ణ కార్డుగా మార్చగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్య నిమిత్తం జిల్లా పౌరసరఫరాల అధికారికి ఎండార్స్ చేశారు.జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామపంచాయతీలో గతంలో నిర్మించినటువంటి పశువుల భవనం శిథిలావస్థలో ఉన్నదని చుట్టుపక్కల గోడలు కూడా పగిలిపోయి ఉన్నాయని పశువుల వైద్యం కొరకు ఇబ్బందిగా ఉన్నదని వారి గ్రామానికి కొత్త పశువుల భవనము మంజూరు చేయగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా పశుసంవర్ధక అధికారికి ఎండార్స్ చేశారు..చుంచుపల్లి తండాకు చెందిన బానోతు రమేష్ నాయక్ తమ పిల్లలు లక్ష్మీదేవి పల్లి మండలం త్రివేణి పాఠశాల నందు ఏడు, ఆరో తరగతి చదివి ప్రస్తుతం వేరే పాఠశాలలో చదువుతున్నారని తమ పిల్లలకు టీసీ ఇవ్వాలని పాఠశాలలో దరఖాస్తు చేసుకోగా నేటి వరకు టిసి ఇవ్వడం లేదని కావున మా పిల్లలకు టిసి ఇప్పించగలరని చేసిన దరఖాస్తును పరిశీలించి తగు చర్యల నిమిత్తం జిల్లా విద్యాశాఖ అధికారికి ఎండార్స్ చేశారు.. బూర్గంపాడు మండలం చింతకుంట గ్రామంలో 37 కుటుంబాలతో జీవనం సాగిస్తున్నామని ప్రధాన రహదారి నుంచి మా గ్రామానికి వెళ్లడానికి రోడ్డు వసతి లేక ఇబ్బందులకు గురవుతున్నామని అంతేకాకుండా వారి గ్రామంలో త్రాగునీటి సమస్య అధికంగా ఉండదని చిన్నపిల్లలు చదువుకోడానికి అంగన్వాడి మరియు పాఠశాల లేవని కరెంటు కూడా లేక ఇబ్బందులకు గురవుతున్నామని కావున వారి గ్రామంలో సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేసిన దరఖాస్తులను పరిశీలించి తగు చర్య నిమిత్తం డి సెక్షన్ కి ఎండార్స్ చేశారు..ఈ ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు...





## కౌజు పిట్టల పెంపకం యూనిట్, చేపల పెంపకం యూనిట్ కూరగాయల తోటను సందర్శించిన భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్

**కౌజు పిట్టల పెంపకం ద్వారా ఆదాయ మార్గాలను విస్తరించాలని సూచించిన కలెక్టర్**
**10 గుంటల స్థలం ఉన్న ప్రతి మహిళా రైతు కూరగాయలు పండించడానికి ముందుకు రావాలని, జిల్లాలో వెయ్యి మంది మహిళా రైతులను గుర్తించాలని కలెక్టర్ పిలుపు.**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / 25 ఆగస్టు / అక్షరం న్యూస్:**
లక్ష్మీదేవిపల్లి మండలంలోని శేశగిరినగర్ గ్రామ పంచాయతీలో పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపికైన దుర్గాంబిక గ్రామ సంఘంలోని అరుణోదయ గ్రామ సమాఖ్యలోని ప్రణజ కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను జిల్లా కలెక్టర్, భద్రాద్రి కొత్తగూడెం జితేష్ వి. పాటిల్ సందర్శించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తొలిసారిగా కౌజు పిట్టల పెంపకం యూనిట్‌ను ప్రారంభించినందుకు మహిళా సంఘాలను అభినందించారు. ప్రతి మండలంలోని మహిళా సంఘాల సభ్యులు కూడా కౌజు పిట్టలను పెంచుకోవాలని, దాని ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చని సూచించారు. ప్రతి 40 రోజులకు ఒక్కసారి వీటిని అమ్ముకోవచ్చని, మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉందని తెలిపారు.తదనంతరం చేపల పెంపక యూనిట్‌ను పరిశీలించి వారికి అనేక సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం సుజాతనగర్ మండలంలోని రవి హైబ్రిడ్ సీడ్స్ వారి క్షేత్రాన్ని సందర్శించి, వారు పండిస్తున్న అన్ని రకాల కూరగాయల తోటలను పరిశీలించారు.జిల్లాలో కనీసం 10 గుంటల స్థలం కలిగిన ప్రతి మహిళా రైతు కూరగాయల సాగు ప్రారంభించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం అవసరమైన మౌలిక వసతులు (జిఐ వైరు, ఎదురు గడలు, పాలిథిన్ పేపర్, విత్తనాలు, పెన్సింగ్) వివరాలతో తక్కువ ఖర్చుతో డీటైల్ ప్రాజెక్ట్ రిపోర్ట్‌ను రెండు రోజుల్లో సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఆ ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా జిల్లాలో 1000 మంది మహిళా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.పైలట్ ప్రాజెక్ట్‌గా లక్ష్మీదేవిపల్లి మండలంలోని రైతు వేదికలో కూరగాయల సాగు, మునగ సాగు, కొర్రమీను చేపల పెంపకం మరియు కౌజు పిట్టల పెంపకాన్ని మహిళా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టి పర్యవేక్షించాలని సూచించారు.తరువాత సుజాతనగర్ మండలంలోని నాయకులగూడెం గ్రామంలో కొర్రమీను చేపల యూనిట్‌ను నిర్వహిస్తున్న శ్రీమతి మండే స్రవంతిని కలెక్టర్ అభినందించారు. అక్కడే కూరగాయలు, కౌజు పిట్టల పెంపకం చేపడితే అదనపు ఆదాయం లభిస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, సుజాతనగర్ యం.పి.డి.ఓ, యం.ఆర్.ఓ, లక్ష్మీదేవిపల్లి యం.పి.డి.ఓ, ఎపియం ఫాం, రెండు మండల ఎపియంలు మరియు సిసిలు పాల్గొన్నారు.

## కేసముద్రం మండల స్థాయి టి ఎల్ ఎమ్ మేళా



**మహబూబాబాద్ /కేసముద్రం /ఆగస్టు 25/అక్షరం న్యూస్**
:-కేసముద్రం మండల విద్యాశాఖాధికారి కాలేరు యాదగిరి పర్యవేక్షణలో జిల్లా విద్యాశాఖ ఆదేశానుసారం జెడ్పిఎస్ఎస్ కేసముద్రం స్టేషన్ లో టి ఎల్ ఎం మేళా సోమవారం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జెడ్ పి ఎస్ ఎస్ కేసముద్రం ( స్టేషన్) హెచ్ఎం బి.రాజు జెడ్ పి ఎస్ ఎస్ కల్వల హెచ్ఎం బండారు నరేందర్ జెడ్ పి ఎస్ ఎస్ కేసముద్ర%శీ%(వి) హెచ్.ఎం వి. రాజశేఖర్ జడ్.పి.హెచ్.ఎస్ ఉప్పరపల్లి హెచ్ఎం కే. చంద్రశేఖర్ పాల్గొన్నారు. టి ఎల్ ఎం మేళాలో కేసముద్ర%శీ% మండలంలోని ప్రాథమికోన్నత మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మండలం నుంచి 30 పాఠశాలల గైడ్ టీచర్స్ పాల్గొన్నారు.తెలుగు, ఆంగ్లం,గణితం మరియు పరిసరాల విజ్ఞానంలో వివిధ రకాలైన బోధనా కృత్యాలు తయారు చేసుకుని వచ్చి బోధనభ్యాసనములు ఏ విధంగా ఉపయోగపడతాయో వివరించారు. టి ఎల్ ఎం మేళా కృత్యాలను మదింపు చేయడానికి ఏ అశోక్, జి యాదగిరి ఏ భాస్కర్ జడ్జిలుగా వ్యవహరించారు. టిఎల్ఎం కార్యక్రమాన్ని పి సత్యనారాయణ గ్రంథస్తం చేశారు.ఇట్టి కార్యక్రమంలో అన్ని కాంప్లెక్స్ ల సి ఆర్ పి లు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలను చేర్పించండి...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ 25 ఆగస్టు / అక్షరం న్యూస్ :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కోరారు. జిల్లాలోని 21 పాఠశాలల్లో ప్రీ ప్రైమరీకి తరగతుల ప్రారంభించడానికి ప్రభుత్వము నుండి అనుమతి వచ్చిన సందర్భంలో కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమన్వయ సమావేశంలో మాట్లాడుతూ ఈ 21 పాఠశాలల పరిధిలోని నాలుగు సంవత్సరాలు నిండిన బాల బాలికలను ప్రీ ప్రైమరీ తరగతులలో జరిపించడానికి మండల విద్యాశాఖ అధికారులు, ఐసిడిఎస్ అధికారులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఈ పిల్లలకు కావలసిన యూనిఫామ్, పుస్తకాలు, క్రీడా పరికరాలు, అందించనున్నామని, పాఠశాలను రంగులతో ఆకర్షణీయంగా తయారు చేసి పిల్లలను ఆకర్షించాలని అన్నారు. ఈ పిల్లలకు మధ్యాహ్న భోజనం అదేవిధంగా అల్పాహారం కూడా అందించనున్నామని కలెక్టర్ తెలిపారు. పిల్లలందరికీ ఆరోగ్య పరీక్షలు చేసి వారికి కావలసిన వైద్య సహాయం కూడా అందించడానికి ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. పిల్లలకు కావలసిన అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయడంలో మండల విద్యాశాఖ అధికారులు ఎటువంటి అలసత్వం ప్రదర్శించరాదని, ప్రతి పాఠశాలలో కనీసం 20 మంది పిల్లలు ఉండేటట్టుగా ఏర్పాట్లు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 1వ తేదీ నాటికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తిచేసి పిల్లలను ఒక పండగ వాతావరణం లో పాఠశాలల్లో చేర్పించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి బి.నాగలక్ష్మి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలతా లేనినా, మండల విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## బెండకాయలను తింటే ఇన్ని లాభాలు

# కలుగుతాయా..



బెండకాయలు.. వీటినే ఇంగ్లిష్‌లో ఓక్రా అని, లేడీస్ ఫింగర్ అని కూడా పిలుస్తారు. బెండకాయలను మొదటగా ఆఫ్రికాలో పండించారు. అక్కడి నుంచి ఇవి ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలకు వ్యాపించాయి. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది బెండకాయలను ఎంతో ఇష్టంగా తింటుంటారు. వీటితో అనేక రకాల వంటకాలను చేస్తుంటారు. బెండకాయలను లేతగా ఉన్నప్పుడే తినాల్సి ఉంటుంది. ముదిరితే రుచి అంత బాగోవు. ఇక బెండకాయలతో మనం వేపుడు, పులుసు వంటివి చేస్తుంటాం. చాలా మంది వీటిని చారు వంటి వాటిలోనూ వేస్తుంటారు. దీంతో ఇవి చక్కని రుచిని కలిగి ఉంటాయి. అయితే బెండకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వీటిల్లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. అలాగే పొటాషియం, మెగ్నిషియం కూడా ఎక్కువగానే ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి.

హార్ట్ ఎటాక్ రాదు.. బెండకాయల్లో విటమిన్లు ఎ, సిలతోపాటు మెగ్నిషియం, పొటాషియం, క్యాల్షియం సమృద్ధిగా ఉంటాయి. ఇవి మనల్ని అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ కాయలను తరచూ తినడం వల్ల వీటిల్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమయ్యేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. బెండకాయలను తరచూ తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. జీర్ణవ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణాశయం, పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. బెండకాయలను తినడం వల్ల మన శరీరం ఆహారాల్లో ఉండే కొవ్వును శోషించుకోదు. దీంతో శరీరంలో కొలెస్ట్రాల్ చేరకుండా అడ్డుకోవచ్చు. ఫలితంగా రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

అధిక బరువు తగ్గుతారు.. బెండకాయల్లో పాలిఫినాల్స్ అనే సమ్మేళనాలు సమృద్ధిగా ఉంటాయి. అలాగే వీటిల్లో ఫైబర్ కూడా ఎక్కువగానే ఉంటుంది. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీంతో డయాబెటిస్ అదుపులో ఉంటుంది. మధుమేహం ఉన్నవారికి బెండకాయలు ఒక వరం అనే చెప్పవచ్చు. వీటితో డయాబెటిస్‌ను అదుపులో ఉంచుకోవచ్చు. బెండకాయలను తినడం వల్ల విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను పటిష్టం చేస్తాయి. దీంతో రోగాలు, ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణ లభిస్తుంది. అధిక బరువు ఉన్నవారు బెండకాయలను తరచూ తింటుంటే బరువును తగ్గించుకోవచ్చు. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయకుండా చేయడంలో బెండకాయలు ఎంతో ఉపయోగపడతాయి. దీంతో అధిక బరువును తగ్గించుకోవచ్చు.

కంటి చూపు మెరుగు పడుతుంది.. బెండకాయల్లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగు పరుస్తుంది. తరచూ బెండకాయలను తినడం వల్ల కళ్లను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. వయస్సు మీద పడడం వల్ల వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. వీటిని తింటుంటే శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గించుకోవచ్చు. బెండకాయల్లో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు శరీరంలోని నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. ఈ కాయల్లో క్యాల్షియం, విటమిన్ సి, మెగ్నిషియం అధికంగా ఉంటాయి. ఇవి ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇలా బెండకాయలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

## తరచూ ఒళ్లు నొప్పులుగా ఉంటుందా..

### అయితే ఇవే కారణాలు కావచ్చు..!



మనకు తరచూ పలు అనారోగ్య సమస్యలు వస్తూనే ఉంటాయి. వాటిల్లో బాడీ పెయిన్స్ కూడా ఒకటి. ఒళ్లు నొప్పులు అనేవి సహజంగానే మనకు తరచూ వస్తూనే ఉంటాయి. కాస్త ఎక్కువగా పనిచేసినా లేదా పలు ఇతర కారణాల వల్ల కూడా మనకు ఒళ్లు నొప్పులు వస్తుంటాయి. అయితే ఇవి రోజూ సరిగ్గా నిద్రిస్తే ఉండవు. ఇందుకు ఎలాంటి పెయిన్ కిల్లర్స్‌ను వాడాల్సిన పనిలేదు. కానీ కొందరికి మాత్రం ఒళ్లు నొప్పులు ఎల్లప్పుడూ ఉంటాయి. ఇలా ఒళ్లు నొప్పులు ఎల్లప్పుడూ ఉంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ఏ పనిచేయలేకపోతుంటారు. బయటకు వెళ్లలేకపోతుంటారు. ఇలా ఒళ్లు నొప్పులు ఎప్పుడూ ఉండడం వెనుక పలు బలమైన కారణాలు ఉంటాయని వైద్యులు చెబుతున్నారు. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం.నిద్రలేమి.. మనం రోజుకు 6 నుంచి 8 గంటలపాటు నిద్రించాలి. ఈ విషయాన్ని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మనం నిద్రపోయినప్పుడే శరీరం శక్తి వనరులను పునరుత్పత్తి చేసుకుంటుంది. నిద్ర మనల్ని రీఫ్రెష్ చేస్తుంది. అయితే ఈ రోజుల్లో చాలా మంది నిద్రలేమితో బాధపడుతున్నారు. తగినంత నిద్ర లేకపోవడం వల్ల శరీం శక్తి వనరులను భర్తీ చేసుకోకపోవడంతో ఒళ్లు నొప్పులు వస్తాయి. కనుక ఒళ్లు నొప్పులకు దీన్ని ప్రధాన కారణంగా చెప్పవచ్చు. శరరీంలో నీరు తగ్గిపోవడం వల్ల నొప్పులకు దారి తీస్తుంది. శరీరానికి అవసరం అయిన నీటిని తాగకపోవడం, దానికి తోడు శరీరం లోంచి నీరు బయటకు పోవడం వల్ల డీహైడ్రేషన్ బారిన పడతారు. దీని వల్ల అలసట, ఒళ్లంతా నొప్పులు వస్తాయి. ఒళ్లు నొప్పులు వచ్చేందుకు దీన్ని కూడా ఒక కారణంగా చెప్పవచ్చు.కీళ్ల నొప్పులు.. రక్తంలో ఐరన్ చాలా ముఖ్యమైన మూలకం అని చెప్పవచ్చు. ఇది తక్కువ మొత్తంలో ఉండడం వల్ల శరీరంలోని వివిధ భాగాలకు పోషకాలు, ఆక్సిజన్ సరిగ్గా లభించవు. ఫలితంగా అలసటతోపాటు బాడీ పెయిన్స్ కూడా వస్తాయి. ఆర్థరైటిస్ లేదా కీళ్ల వాపుల సమస్యలు ఉన్నవారికి కూడా తరచూ ఒళ్లు నొప్పులు వస్తుంటాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తగ్గించుకుంటే బాడీ పెయిన్స్‌ను తగ్గించుకోవచ్చని అంటున్నారు. చలి, వానా కాలాల్లో జలుబు, ఫ్లూ సమస్యలు సర్వ సాధారణంగా అందరికీ వస్తూనే ఉంటాయి. అయితే ఈ వైరల్ ఇన్ఫెక్షన్ల వల్ల కూడా విపరీతంగా ఒళ్లు నొప్పులు ఉంటాయి. కనుక ఒళ్లు నొప్పులకు వీటిని కూడా కారణాలుగా చెబుతున్నారు.ఒత్తిడి.. ఒత్తిడి మనల్ని శారీరకంగానే కాక మానసికంగా కూడా ప్రభావితం చేస్తుంది. ఒత్తిడి ఎక్కువైతే శరరీం బాగా అలసిపోతుంది. దీంతో శరీరం మరింత బలహీనంగా మారుతుంది. దీని వల్ల రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో మీ శరీరం ఎన్నో రోగాలకు నిలయంగా మారుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ శరీర నొప్పులుకు కారణం అవుతాయని అంటున్నారు. ఇలా మీకు ఒళ్లు నొప్పులు తరచూ వస్తున్నాయంటే ఇవన్నీ కారణాలుగా చెప్పవచ్చు. వీటిల్లో సరైన కారణాన్ని తెలుసుకుని అందుకు తగిన విధంగా సమస్యను పరిష్కరించుకోవాలి. దీంతో ఒళ్లు నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## పచ్చి బఠానీలను రోజూ ఒక కప్పు ఉడకబెట్టి తినండి..

### ఏం జరుగుతుందో తెలుసా..?



పచ్చి బఠానీలు అంటే చాలా మందికి ఇష్టంగానే ఉంటుంది. వీటిని ఉడకబెట్టి లేదా వేయించుకుని తింటుంటారు. ఇలా తింటే ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. ఇక అనేక రకాల మసాలా వంటకాలు, రైస్ వంటకాల్లోనూ పచ్చి బఠానీలను వేస్తుంటారు. పచ్చి బఠానీలతో చేసే కూరలు చాలా రుచిగా ఉంటాయి. అయితే పచ్చి బఠానీల్లో వాస్తవానికి ఎన్నో పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా మన శరీరానికి ఉపయోగపడే అనేక రకాల విటమిన్లు, మినరల్స్‌తోపాటు ఫైబర్ కూడా సమృద్ధిగా లభిస్తుంది. ఈ క్రమంలోనే పచ్చి బఠానీలను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో ఉడకబెట్టి తింటే ఎన్నో లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

అధిక బరువు తగ్గుతారు..పచ్చి బఠానీల్లో అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇవి మన శరీరానికి శక్తిని, పోషణను అందిస్తాయి. వీటిని ఏ ఆహారంలో అయినా సరే కలిపి తినవచ్చు. లేదా ఉడకబెట్టి నేరుగానే తినవచ్చు. ఒక కప్పు పచ్చి బఠానీలను తినడం వల్ల సుమారుగా 50 నుంచి 60 క్యాలరీలు మాత్రమే లభిస్తాయి. అలాగే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. అంతగా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఫలితంగా ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. కనుక అధిక బరువు ఉన్నవారు బరువు తగ్గాలని చూస్తుంటే వీటిని కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకుంటే ఫలితం ఉంటుంది. పచ్చి బఠానీలను తింటుంటే ప్రోటీన్లు సమృద్ధిగా లభిస్తాయి. నాన్ వెజ్ తినలేని వారికి ఇవి మంచి ప్రోటీన్లను అందిస్తాయి. ఒక కప్పు పచ్చి బఠానీలను తింటే సుమారుగా 30 గ్రాముల మేర ప్రోటీన్లను పొందవచ్చు. దీంతో శక్తి లభిస్తుంది. కండరాలు ఉత్తేజం అవుతాయి.

ఎముకల బలానికి..పచ్చి బఠానీల్లో క్యాల్షియం కూడా ఎక్కువగానే ఉంటుంది. ఒక కప్పు పచ్చి బఠానీలను తింటే సుమారుగా 20 మిల్లీగ్రాముల మేర క్యాల్షియం లభిస్తుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. పచ్చి బఠానీలను ఒక కప్పు మోతాదులో తింటే ఐరన్ 5 మిల్లీగ్రాముల మేర లభిస్తుంది. ఇది రక్తం తయారయ్యేలా చేస్తుంది. దీంతో రక్తహీనత తగ్గుతుంది. వీటిని తింటే ఫైబర్ సమృద్ధిగా లభిస్తుంది. ఒక కప్పు మోతాదులో వీటిని సేవిస్తే సుమారుగా 10 నుంచి 15 గ్రాముల మేర ఫైబర్ లభిస్తుంది. ఇది జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. అజీర్తి, గ్యాస్, మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం అందిస్తుంది. అలాగే బరువు తగ్గేందుకు కూడా ఈ ఫైబర్ ఎంతగానో సహాయ పడుతుంది.విటమిన్ ఎ..పచ్చి బఠానీలను ఒక కప్పు మోతాదులో తింటే మనకు రోజకు కావల్సిన విటమిన్ ఎలో 4 శాతం వరకు లభిస్తుంది. అదే విటమిన్ కె అయితే 20 శాతం, విటమిన్ సి 15 శాతం, మాంగనీస్ 20 శాతం మేర లభిస్తాయి. పచ్చి బఠానీల్లో ఉండే విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరుస్తుంది. వీటిల్లోని విటమిన్ కె ఎముకలను బలంగా ఉంచడంతోపాటు గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం అవకుండా జాగ్రత్త పడవచ్చు. వీటిల్లో ఉండే విటమిన్ సి చర్మాన్ని సంరక్షించడంతోపాటు రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. ఇలా పచ్చి బఠానీలను తరచూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎన్నో అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## రోజూ వీటిని నాలుగు తినండి చాలు..



మార్కెట్‌లో మనకు అనేక రకాల పండ్లు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ లభిస్తుంటాయి. వాటిల్లో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. కానీ చాలా వరకు అలాంటి డ్రై ఫ్రూట్స్ గురించి చాలా మందికి తెలియదు. వాస్తవానికి అలాంటి డ్రై ఫ్రూట్స్ మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు. వాటిని తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. అలాంటి వాటిలో యాప్రికాట్స్ కూడా ఒకటి. ఇవి పండ్లుగానే కాక మనకు డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ అందుబాటులో ఉంటాయి. యాప్రికాట్స్‌ను ఎక్కువగా పండ్ల స్టాల్స్‌లో, సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. ఇవి నారింజ రంగులో ఉంటాయి. రుచి పుల్లగా, తియ్యగా ఉంటుంది. అయితే ఈ యాప్రికాట్స్ మనకు అనేక లాభాలను అందిస్తాయి. రోజూ కనీసం నాలుగు యాప్రికాట్స్‌ను తింటే చాలు.. అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.


కంటిచూపు, చర్మ సంరక్షణకు..యాప్రికాట్స్‌లో విటమిన్ ఎ సమృద్ధిగా ఉంటుంది. ఇది కళ్లకు తేమను అందిస్తుంది. దీంతో కళ్లు పొడిబారడం, దురదలు పెట్టడం తగ్గుతుంది. కంప్యూటర్ల ఎదుట ఎక్కువ సేపు కూర్చుని పనిచేసేవారికి సహజంగానే ఈ సమస్యలు వస్తుంటాయి. కనుక వారు ఈ పండ్లను తింటే కళ్లు పొడి బారడాన్ని తగ్గించుకోవచ్చు. దీంతోపాటు కళ్లలో ఉండే మంట తగ్గిపోతుంది. అలాగే ఈ పండ్లను తినడం వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. రేచీకటి తగ్గుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలను రాకుండా అడ్డుకోవచ్చు. యాప్రికాట్స్‌లో విటమిన్లు ఎ, సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి చర్మ కణాలను రక్షిస్తాయి. విటమిన్ సి వల్ల శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.

జీర్ణ వ్యవస్థ పనితీరుకు..యాప్రికాట్స్‌లో సాల్యుబుల్, ఇన్‌సాల్యుబుల్ ఫైబర్ రెండూ ఉంటాయి. ఇవి మలాన్ని మెత్తగా చేస్తాయి. దీంతో మలబద్దకం ఉండదు. రోజూ సుఖ విరేచనం అవుతుంది. అలాగే జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. గ్యాస్, అసిడిటీ, అజీర్ణం వంటివి ఉండవు. యాప్రికాట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి వాపుల నుంచి శరీరాన్ని రక్షిస్తాయి. దీంతో గుండె జబ్బులు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. అలాగే ఈ పండ్లలో ఫినోలిక్ సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. దీంతో క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. క్యాన్సర్ వచ్చే అవకాశాలు తగ్గుతాయి.

రోగ నిరోధక శక్తికి.. యాప్రికాట్స్‌లో విటమిన్ ఎ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఇన్‌ఫ్లామేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. దీంతో రోగ నిరోధక వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. ఇమ్యూనిటీ పవర్ పెరుగుతుంది. యాప్రికాట్స్‌లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. అలాగే యాప్రికాట్స్‌ను తినడం వల్ల లివర్ సురక్షితంగా ఉంటుంది. లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా డ్రై యాప్రికాట్స్‌ను రోజుకు కనీసం 4 తింటే చాలు, అనేక లాభాలను పొందవచ్చు. అన్ని విధాలుగా ఆరోగ్యంగా ఉండవచ్చు.

## జామ ఆకులు మనకు చేసే మేలు అంతా ఇంతా కాదు..

### ఈ విషయాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..



జామ పండ్లు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్న విషయం అందరికీ తెలిసిందే. జామకాయలను కూడా చాలా మంది ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఇవి మనకు ఏడాది పొడవునా దాదాపుగా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. జామ పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. జామ పండ్లలో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. రోగాలు రాకుండా చూస్తుంది. చర్మాన్ని సంరక్షిస్తుంది. ఈ పండ్లలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం ఉండవు. ఇలా జామ పండ్లతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. అయితే కేవలం పండ్లే కాదు.. ఆకులు కూడా మనకు కలిగే అనేక వ్యాధులను తగ్గించడంలో ఎంతగానో పనిచేస్తాయి.

నోటి సమస్యలకు..జామ ఆకుల్లో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇవి మనకు కలిగే వ్యాధులను నయం చేయడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయి. జామ ఆకుల్లో అధిక మొత్తంలో ట్యానిన్స్, ఆక్సలేట్స్ ఉంటాయి. అందువల్ల నోటిపూత, నోటిలో పుండ్లు, చిగుళ్ల వాపు, గొంతు నొప్పి వంటి నోటి సమస్యలతో బాధపడేవారు లేత జామ ఆకులను నమిలితే ప్రయోజనం ఉంటుంది. లేదా జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను నోట్లో పోసుకుని పుక్కిలించాలి. దీంతో సమస్యలు తగ్గుతాయి. అలాగే జామ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది.వెన్ను నొప్పికి..ప్రస్తుత తరుణంలో చాలా మంది వెన్ను నొప్పి సమస్యతో బాధపడుతున్నారు. నిత్యం కంప్యూటర్ల ఎదుట కూర్చుని పనిచేసే ఉద్యోగాలు చేస్తున్నారు. దీంతో వెన్ను నొప్పి వస్తోంది. అయితే ఈ సమస్య ఉన్నవారు జామ ఆకుల నీళ్లను రోజూ తాగుతుండాలి. ఈ ఆకుల్లో యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి నొప్పులు, వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జామ ఆకుల నీళ్లను రోజూ సేవిస్తుంటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చని ఆయుర్వేదం చెబుతోంది. జామ ఆకుల్లో క్యాన్సర్ కణాలను నాశనం చేసే యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలు రక్షించబడతాయి. క్యాన్సర్లు రాకుండా ఉంటాయి.నిద్రలేమి సమస్యకు..రాత్రి పూట జామ ఆకులతో తయారు చేసిన నీళ్లను భోజనం చేసిన అనంతరం తాగితే మైండ్ రిలాక్స్ అవుతుంది. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడవచ్చు. దీంతో మనస్సు ప్రశాంతంగా మారి చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. జామ ఆకుల నీళ్లను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. పొట్టలో గ్యాస్ ఉత్పత్తి కాదు. మలబద్దకం నుంచి ఉపశమనం పొందవచ్చు. జామ ఆకుల నీళ్లను తాగితే శరీరంలోని అన్ని అవయవాలకు రక్త సరఫరా మెరుగు పడుతుంది. రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

## కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు జన్మదిన వేడుకలు



ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 25(అక్షరం న్యూస్)

ఓదెల మండలం కోలనూర్ గ్రామంలో కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మింగాని మనోహర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షుడు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ మనోహర్ అన్న ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని కోరారు ఈ కార్యక్రమంలో కేటీఆర్ సేన మండల అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకటరెడ్డి, కేటీఆర్ సేన జిల్లా ప్రధాన కార్య చర్లపల్లి సురేష్ గౌడ్, నాయకులు బినవేణి పరశురాములు, అంజన్ రెడ్డి, గడ్డం అజయ్,దర్మల రవి, వినయ్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారులి

## ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడి రైతు మృతి

కరీంనగర్/జమ్మికుంట/ఆగస్టు 25/అక్షరం న్యూస్:



జమ్మికుంట మండలం గంగ్రపల్లి గ్రామానికి చెందిన ఓర్సు. లింగయ్య (56) అనే రైతు ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే అదే గ్రామానికి చెందిన జైదా రామకృష్ణ వ్యవసాయ పనుల నిమిత్తం కూలీలను తీసుకొని పొలం నాటు కొరకు కూలీలను దింపి వస్తున్న సమయంలో చెరువుకట్టపై ట్రాక్టర్ అదుపుతప్పి చెరువులో బోల్తాపడగా ట్రాక్టర్ పై ఉన్న రైతు అక్కడికక్కడే మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే తన తండ్రి మృతి చెందాడని ఓర్సు రాజకుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పట్టణ సీఐ ఎస్ రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## ప్రణవ్ నివాసానికి కాంగ్రెస్ అగ్ర నాయకులు...

**- సింగాపూర్ లో ఘనంగా స్వాగతం పలికిన ప్రణవ్.**

**- కాంగ్రెస్ మయమైన హుజూరాబాద్ ప్రధాన చౌరస్తాలు.**



కరీంనగర్/హుజురాబాద్/ఆగస్టు 25/అక్షరం న్యూస్:

స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజా జనహిత రెండవ విడత పాదయాత్ర కార్యకర్తల్లో మంచి జోష్ నింపింది.చొప్పదండి నియోజకవర్గంలో పాదయాత్ర ముగించుకొని వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గానికి వెళ్ళే క్రమంలో హుజూరాబాద్ మండలం సింగాపూర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఏఐసిసి తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్,ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,ఇతర ముఖ్య నాయకులకు ఘనంగా స్వాగతం పలికారు.సింగపూర్ పంచాయతీ కార్యాలయం నుండి ప్రణవ్ నివాసానికి ర్యాలీగా వెళ్లారు.అనంతరం ఆయన నివాసంలో అల్పాహారం తీసుకొని,కార్యకర్తలకు అభివాదం చేశారు.అగ్ర నాయకుల పర్యటనతో హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో మంచి జోష్ నింపింది.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ స్థానాలు వచ్చేలా కృషి చేయాలని,కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథకాలు ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని కార్యకర్తలకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా నాయకురాళ్లు,బ్లాక్ కాంగ్రెస్,బీసీ, ఎస్సీ,మైనారిటి, యువజన, ఎన్ఎస్యూఐ,సేవాదళ్,అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఒగ్గు పూజారులకు 35 శాతం వాటా జీవో పత్రాన్ని అందించిన మంత్రి





ఓదెల/పెద్దపల్లి ఆగస్టు 25(అక్షరం న్యూస్) ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో పనిచేస్తున్న ఒగ్గు పూజారులకు 25 శాతం ఉన్న కమిషన్ శాతంను 10 శాతం పెంచి 35 శాతం వాటా జీవో పత్రాన్ని ఒగ్గు పూజారులకు మంత్రి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ ఎమ్మెల్యే విజయ రమణారావు చేతుల మీదుగా ఒక పూజారులకు అందించారు ఈ సందర్భంగా ఒగ్గు పూజారులు గజమాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుక్కు పూజారులకు విశ్రాంతి భవనం కోసం 20 లక్షలు నిధులతో భవనం నిర్మాణం కోసం శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని ఒగ్గు పూజారులు ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

# ఆలయ ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేయించిన అసిస్టెంట్ కమిషనర్





ఓదెల/ పెద్దపల్లి ఆగస్ట్ 25(అక్షరం న్యూస్) పెద్దపల్లి జిల్లాలోని అతిపెద్ద శైవ పుణ్యక్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ధర్మకర్తలుగా సోమవారం ప్రమాణస్వీకారం చేయించిన దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సుప్రియ ఈ సందర్భంగా ఆలయ గర్భగుడి ఆవరణంలో ఆలయ ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేయించారు అనంతరం ధర్మకర్తల్లో ఒకరైన చీకట్ల మొండయ్య ను ఆలయ చైర్మన్గా సభ్యులు ఎన్నుకోవడంతో చైర్మన్ చీకట్ల మొండయ్య మరియు ధర్మకర్తలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ విధి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా మంచి సహృదయంతో ఆలయ అభివృద్ధికి తోడ్పడాలని చైర్మన్ ను సభ్యులను అభినందించారు . కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ అసిస్టెంట్ కమిషనర్ తో పాటు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మరియు ఆలయ ఈవో బి సదయ్య జూనియర్ అసిస్టెంట్ బి కుమారస్వామి రత్నాకర్ రాజయ్య తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు



# మండల స్థాయిలో విద్యార్థులకు హ్యాండ్ రైటింగ్ పోటీలు

**హ్యాండ్ రైటింగ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులను అభినందించిన ఎంఈఓ**

కరీంనగర్/ఇల్లందకుంట/ఆగస్టు 25/అక్షరం న్యూస్:

ఇల్లందకుంట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హ్యాండ్ రైటింగ్ పోటీలను నిర్వహించారు. సోమవారం రోజున మండల కేంద్రంలో నిర్వహించిన హ్యాండ్ రైటింగ్ పోటీల్లో పాల్గొని విజేతలగా నిలిచిన విద్యార్థులను మండల ఎంఈఓ కె .రాము నాయక్ అభినందించారు. ఈ పోటీలలో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు, కేజీబీపీ పాఠశాల విద్యార్థులు, 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. హ్యాండ్ రైటింగ్ పోటీల్లో ఇల్లందకుంట కేజీబీపీ పదవ తరగతి విద్యార్థి వీ .రేణుక ప్రథమ స్థానం నిలిచారు. ద్వితీయ బహుమతి జడ్.పి.హెచ్.ఎస్ సిరిసేడు పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని భోగొని చైతన్య, త్రితీయ బహుమతి ఇల్లందకుంట జడ్పీహెచ్ఎస్ 9వ తరగతి విద్యార్థిని ఏం. రచన లు విజేతలుగా నిలిచారు. హ్యాండ్ రైటింగ్ పోటీల్లో పాల్గొని ప్రథమ ,ద్వితీయ, తృతీయ తనలో స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు మండల విద్యాధికారి కే .రాములు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి తస్మిన్ నజ్మీమ్ , ఆంగ్ల ఉపాధ్యాయులు సిహెచ్ వేణు, ఏ సత్యం, ఆర్ వేణుగోపాల్ చారి, బి పద్మ, కిషన్ నాయక్, ఏం ప్రసాద్, ఉమాదేవి, జయపాల్ రెడ్డి, సంగిరెడ్డి, రాధిక, సురేష్, శంకర్,, ఉమాదేవి, పరమేశ్వర్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## పోతుగల్ విషాదం.. పొలం ఒడ్డు నుండి పడి వ్యక్తి మృతి

రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-26(అక్షరం న్యూస్)

ప్రమాదవశాత్తు ఒడ్డు నుండి పొలంలో పడి వ్యక్తి మృతి చెందిన సంఘటన ముస్తాబాద్ మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో సోమవారం ఉదయం చోటు చేసుకుంది.ముస్తాబాద్ ఎస్ఐ గణేష్ తెలిపిన వివరాల ప్రకారం.పోతుగల్.గ్రామానికి చెందిన కొప్పు శివరాజ్ (50) ఉదయం తన పొలంలో ఒడ్డు పై నడుస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి బురదలో బొక్క బోర్ల పడి మృతి చెందాడని. మృతుని తండ్రి కొప్పు కిష్టయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. మృతునికి ఒక కూతురు ఒక కుమారుడు కలడని తెలిపారు.





# మల్లికార్జున స్వామి ఆలయం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్



### ఆలయ పాలకవర్గం ప్రమాణస్వీకారంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 25(అక్షరం న్యూస్) ఓదెల భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు పాలకవర్గం మరియు చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన సాంఘిక సంక్షేమ గిరిజన మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి. లక్ష్మణ్ కుమార్. ఎమ్మెల్సీ భాను ప్రసాద్ మరియు ఎమ్మెల్యే చింతకుంట విజయ రామారావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు భాను ప్రసాద్ రావు ఎమ్మెల్సీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పనికి ఆలయానికి ఆహ్వానించారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులతో అభిషేకాలు అర్చనలు నిర్వహించి తీర్థప్రసాదములు అందించి శాలువతో సన్మానం చేసి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో

ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తప్పకుండా నా వంతు కృషి చేస్తానని పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద దేవస్థానం ఓదెల మల్లికార్జున స్వామి ఆలయం అని అదేవిధంగా ఆలయంలో నిత్య కళ్యాణం పచ్చ తోరణం జరిగే విధంగా భక్తులు అనేక జిల్లాల నుండే కాకుండా రాష్ట్రాల నుండి భక్తులు వచ్చి తమ మొక్కులు చెల్లించుకుంటున్నారని అదేవిధంగా ఆలయం చుట్టూ 500 మీటర్ల వరకు ఉన్న దేవాలయం భూములు ఎవరు అమ్మ రాదు ఎవరు కొనరాదని అన్నారు అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం పాలక సభ్యులతో కలిసి జిల్లా మంత్రులు శ్రీధర్ బాబు అడ్లూరి లక్ష్మణ్ కుమారు మరియు దేవాదాయ



శాఖ మంత్రి కొండా సురేఖ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి నీ కలిసి ఈ ఆలయానికి ప్రత్యేక నిధులు తీసుకురావడం కోసం మాట్లాడుతామని తప్పకుండా అన్ని విధాల అభివృద్ధి చేస్తామని అన్నారు అదేవిధంగా ధర్మకర్తలు చైర్మన్ ఒక కృత నిశ్చయంతో ఆలయానికి సేవ చేయాలి తప్ప. ఎలాంటి తప్పులు చేయకూడదని అవసరమైతే దేవాలయానికి 10 రూపాయలు ఖర్చు పెట్టాలి తప్ప దేవాలయం డబ్బులు ఎట్టి పరిస్థితిలో ముట్టకూడదని అలా ఎవరు చేసినా ఆ మల్లికార్జున స్వామి చూసుకుంటాడని హెచ్చరించారు ఎవరైతే దేవాలయం సొమ్మును తిన్న దుర్వినియోగం చేసిన అలాంటి వ్యక్తులను ఆ స్వామివారు ఎప్పుడు క్షమించడని అన్నారు కొంతమంది ఆలయం చుట్టూ భూములు కొని రియల్ ఎస్టేట్ చేసి విపరీతంగా ధరలు పెంచేశారని దానిపై కూడా త్వరలో ఓ నిర్ణయం తీసుకుంటామని అన్నారు



అదేవిధంగా ప్రభుత్వం వచ్చిన తర్వాత కొద్దీ నెలలోనే మండలాన్ని అత్యధిక నిధులతో అభివృద్ధి చేస్తూ ఉన్నామని అన్నారు

### ఆలయ అభివృద్ధికి కృషి ... ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు

ఈ ఆలయానికి ప్రత్యేకమైన చరిత్ర ఉందని ఈ ఆలయం అభివృద్ధి చేయడం కోసం తమ వంతు తప్పకుండా కృషి చేస్తానని ఆలయం చుట్టూ ఉన్న భూములను ఆలయానికి తిరిగి వచ్చే విధంగా చర్యలు తీసుకొని భక్తుల సౌకర్యం కోసం అనేక ఏర్పాట్లకు కృషి చేస్తామని అన్నారు

### ఆలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్....మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఆలయం అభివృద్ధి కోసం ఒక మాస్టర్ ప్లాన్ తో ముందుకు పోయిఆలయానికి ప్రత్యేక నిధులు తీసుకురావడం కోసం తమ వంతు తప్పకుండా కృషి చేస్తానని ఆలయ అభివృద్ధికి ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మరియు దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ. మరియు మీ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు తో కలిసి సీఎం దృష్టికి తీసుకెళ్లి ఆలయం కనివిని ఎరగని రీతిలో అభివృద్ధి అయ్యేవిధంగా తప్పకుండా నా వంతు చర్యలు తీసుకుంటారని మీ అభిమాన ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పట్టుపట్టాడు అంటే తప్పకుండా అభివృద్ధి కావాల్సిందేనని తన నమ్మకాన్ని నిలబెట్టుకోవడం కోసం తప్పకుండా మేమంతా కృషి చేసి ప్రత్యేకమైన నిధులు తీసుకొచ్చి ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అన్నారు

అనంతరం నూతనంగా ఆలయ చైర్మన్ గా నియమితులైన చీకట్ల మొండయ్యను మరియు పాలకవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ ఈర్ల సరూప గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ సుల్తానాబాద్ మునిపాల ప్రకాష్ రావు మాజీ జెడ్పీటీసి సారయ్య గౌడ్ ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మాజీ మార్కెట్ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ బోడ కుంటి చిన్నస్వామి తో పాటు వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిల భక్తులు ఒగ్గు పూజారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం.. గ్లాస్, స్టీల్ ప్లేట్లు వితరణ



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -25(అక్షరం న్యూస్ ).

ముస్తాబాద్ మండల కేంద్రం లో ఎంపీపీ ఎస్ అంబేద్కర్ నగర్ పాఠశాల లో చదువుతున్న విద్యార్థులకు ముస్తాబాద్ వాస్తవ్యులు కీర్తిశేషులు మల్లారపు రాజ మల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులైన మల్లారపు కిరణ్ రెడ్డి హైకోర్టు అడ్వకేట్ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు వితరణ చేయడం తో వాటిని మండల విద్యాధికారి రాజిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్బంగా ధాత కు విద్యార్థుల ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్లమ్మల లక్ష్మణ్ గౌడ్ బాధ వేణి అంజా గౌడ్ సిఆర్పి పరశురాములు తదితరులు పాల్గొన్నారు

## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

- **పెండింగ్ లో ఉన్న 858 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి.**
- **డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ముద్దామల్ల చరణ్**



కరీంనగర్/జమ్మికుంట/ఆగస్ట్ 25/అక్షరం న్యూస్:

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డివైఎఫ్ఐ మండల కార్యదర్శి ముద్దామల్ల చరణ్ అన్నారు. ఈ సందర్భంగా చరణ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్య రంగాన్ని పూర్తిస్థాయిలో ప్రైవేటీకరణ చేసే దిశగా ముందుకు సాగుతున్నాయని కార్పొరేట్ వ్యవస్థకు తొత్తులుగా పనిచేస్తూ పూర్తిస్థాయిలో విద్యారంగా లు నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు సాగుతున్నాయని ఈనాడు పేద మధ్యతరగతి విద్యార్థులకు విద్యను దూరం చేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యతిరేక విధానాలు ఉన్నాయని ఆయన అన్నారు ,ప్రభుత్వ విద్యా వ్యవస్థలను ప్రోత్సహించాల్సిన అవసరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయన గుర్తు చేశారు. కార్పొరేట్ వ్యవస్థకు తొత్తులుగా పనిచేస్తూ ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నీలమట్టం చేసే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ తీరును పూర్తిస్థాయిలో డివైఎఫ్ఐగా తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థులకు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వాని హెచ్చరించారు.


## మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-25(అక్షరం న్యూస్)

కేంద్రం హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బండి సంజయ్ పై పీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ,భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు సౌళ్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక వివేకానంద విగ్రహం వద్ద మహేష్ కుమార్ గౌడ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. దిష్టి బొమ్మ దహనం చేస్తున్న క్రమంలో పోలీస్ లకు బీజేపీ శ్రేణుల మధ్య తోపులట జరిగింది ఈ సందర్బంగా క్రాంతి మాట్లాడుతూ. ప్రజలకు అంకితభావంతో సేవ చేస్తున్న కేంద్రమంత్రి సంజయ్ కుమార్ పై అవమానకర వ్యాఖ్యలు చేయడం కాంగ్రెస్ పార్టీ సంస్కారాన్ని బహిర్గతం చేస్తుందన్నారు. ప్రజాహిత యాత్ర పేరుతో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు ఈ సందర్బంగా కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు.బిజెపి ప్రజాస్వామ్య విలువల కోసం, తెలంగాణ ప్రజల స్వాభిమానం కోసం పోరాడుతుందని అన్నారు. ప్రజలను అవమానించిన మహేష్ గౌడ్ తక్షణమే కరీంనగర్ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బిజెపి మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, మహేశ్వరీ, జిల్లా కార్యదర్శి మీసా సంజీవ్ జిల్లా ఉపాధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి,కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి,తిరుపతి, జనార్ధన్, మీసా శంకర్ , శ్రీనివాస్ రావు, నరేష్, కృష్ణా, కార్తీక్ , పద్మా,సాయి, విజయ్, కదిరే తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు దాడి శ్రీనివాస్ కు ఎన్టిపిసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ సన్మానం



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ రామగుండం నగరపాలక సంస్థ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులుగా ఎంపికైన ఎన్టిపిసి కాంట్రాక్టర్ దాడి శ్రీనివాసులు సోమవారం ఎన్టిపిసి కాంట్రాక్టర్స్ అసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఎన్టిపిసి టెంపరరీ టౌన్షిప్ లోని వినాయక మండపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానం చేశారు. ఇలాంటి ముఖ్యమైన పదవి ఈసారికి ఎన్టిపిసికి దక్కడం అభినందనీయమని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్లు ఏ రాజేశం ఆవులమధుకర్ వెంకట్ రెడ్డి మేకల మల్లేశం పేరం రమేష్ వీరేశం తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గణేష్ మండప నిర్వాహకులు నిబంధనలను పాటించాలి..

**గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్ గోదావరిఖని పట్టణంలోని రాజ్యలక్ష్మి ఫంక్షన్ హాల్ గోదావరిఖని 1 టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో గోదావరిఖని వన్ టౌన్, గోదావరిఖని టూ టౌన్, రామగుండం సర్కిల్ పరిధిలోని గణేశ్ మండపాల నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.... మండపం నిర్వాకులు పోలీసుల సూచనలు పాటిస్తూ శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవాలని అన్నారు.

వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్లో అనుమతి పొందాలన్నారు.

మండపం నిర్వహించే ప్రతి ఒక్కరూ పోలీస్, విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని కోరారు.

విద్యుత్ కనెక్షన్ల విషయంలో జాగ్రత్తలు పాటించండి, నిపుణులతో పనులు చేయించండి.

మండపాల కోసం రోడ్లను పూర్తిగా బ్లాక్ చేయొద్దు, ప్రజలకు అసౌకర్యం కలిగించొద్దు

D Jలకు అస్సలు అనుమతి లేదు . రాత్రి 10 గంటల తర్వాత మైక్ వాడొద్దు.

మైక్లు వాడేటప్పుడు సౌండ్ లెవెల్స్ ప్రభుత్వ నిబంధనల మేరకు మాత్రమే ఉంచాలి

మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఫైర్ సేఫ్టీ నిబంధనలను పాటించాలి

వర్షాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాట్లు చేసుకోవాలి. భక్తుల తాకిడికి తగినట్లు మండపాల దగ్గర ఏర్పాట్లు తప్పనిసరి.

గణేష్ మండపాల వద్ద ఇతర మతాలను, వ్యక్తులను కించపరిచే విధంగా, రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేయడం, పాటలు పాడడం, పాటలు ప్లే చేయడం చేయకూడదు

గణేష్ మండపాల వద్ద చట్ట వ్యతిరేకమైన




కార్యకలాపాలకు పాల్పడకూడదు.

గణపతి మండపాలు ఏర్పాటు చేసే దగ్గర కచ్చితంగా రెండు డ్రమ్ములలో వాడరు ఒక ఐదు బస్తాలలో ఇసుక తప్పనిసరిగా అందుబాటులో ఏర్పాటు చేయాలి అనుకోని అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఉపయోగపడతాయి.

రాత్రి పడుకునేటప్పుడు ఖచ్చితంగా మండపలను కర్టెన్స్ తో, కానీ ఏదైనా రేకులు, ఇతర వస్తువులు అడ్డుపెట్టాలి. లోపలికి జంతువులు గాని లేదా ఇతర వ్యక్తులు లోపలికి రాకుండా, దేవుని వద్ద దీపాలు ఉంటాయి కనుక గాలి కి అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది కనుక భద్రత దృష్ట్యా క్లోజ్ చేసుకోవాలి.

వాహనాలు పార్క్ చేసుకోవడానికి ప్రత్యేక స్థలాలు ఏర్పాటు చేయాలి, ట్రాఫిక్కు ఆటంకం కలిగించరాదు.

మండపాల దగ్గర తగిన శుభ్రత పాటించాలి.

పాయింట్ బుక్ ఏర్పాటు చేసుకోవాలి. మండప నిర్వాహకుల కమిటీ సభ్యుల పూర్తి వివరాలు (పేరు, తండ్రి పేరు, ఫోన్ నెంబర్, చిరునామా). మరియు కమిటీ (ప్రెసిడెంట్/కన్వీనర్/సెక్రటరీ ఎవరో స్పష్టంగా నమోదు చేయాలి.అనుమానాస్పద వ్యక్తుల కదలికలు పోలీసులకు తెలియజేయాలి.రాత్రి 10 గంటల తర్వాత సౌండ్ సిస్టమ్ నిలిపి వేయాలని తెలిపారు. డీజే లు నిషిద్ధమని పేర్కొన్నారు.మండపాల వద్ద పర్యవేక్షణ కోసం కమిటీ సభ్యులు ఇద్దరు ఎల్లప్పుడు ఉండాలన్నారు.

ఇతరులకు ఇబ్బందులు కలిగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద భక్తి భావంతో ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పనులు చేసి కేసుల్లో ఇరుక్కోవద్దని ఏసీపీ గారు హెచ్చరించారు.

గణపతి మండప నిర్వాహకులు ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి అని పోలీసు వారికి సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరి ఇన్స్పెక్టర్ ప్రసాదరావు రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్యారాణి, గోదావరిఖని వన్ టౌన్ ఎస్ఐలు రమేష్, భూమేష్, అనూష,తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ టి యు నూతన కార్యవర్గం



రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -25(అక్షరం న్యూస్ )

రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్ టి యు) ముస్తాబాద్ నూతన కార్యవర్గ ఎన్నిక స్థానిక చీకోడ్ గ్రామం లోని ఎంపీపి ఎస్ పాఠశాల లో పాఠశాల ముగింపు అనంతరం ఎన్నికలు నిర్వహించారు. ఈ. ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షులు మొగిలి లక్ష్మణ్, ఎన్నికల అధికారిగా ప్రధాన కార్యదర్శి రేవోజు సదానందం నిర్వహించారు. ఎస్ టీ యు ముస్తాబాద్ మండల అధ్యక్షులుగా తన్నీరు శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శిగా పోరండ్ల శ్రీనివాస్, కోశాధికారిగా కొంక రాము, ఉపాధ్యక్షులుగా రుద్రోజు లక్ష్మణ్, మహిళ ఉపాధ్యక్షులుగా బిందు మాధవి, జిల్లా కార్యదర్శిగా కుర్ర కన్నయ్య, కార్యదర్శులుగా అనిల్, శంకరమ్మ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అద్యక్ష ప్రధాన కార్యదర్శులు మొగిలి లక్ష్మణ్, రేవోజు సదానందం నూతన మండల శాఖను అభినందించారు. ఉపాధ్యాయ, విద్యా సమస్యలపై ముందుండి పోరాడాలని పిలుపునిచ్చారు. జిల్లాలో స్కావెంజర్ల వేతనాలు విడుదల చేయాలని, ఈ సంవత్సరం స్కావెంజర్ల నియామకానికి ఉత్తర్వులు విడుదల చేయాలని కోరారు.

## కార్టూనిస్టు శంకు మృతి పట్ల మేజిక్ రాజా దిగ్భ్రాంతి



జ్యోతి నగర్ ఎన్టిపిసి ఆగస్టు 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

తెలుగునాట ప్రముఖ సీనియర్ కార్టూనిస్టు శంకు ఆకస్మిక మృతి పట్ల స్థానిక ప్రముఖ కళాకారులు మేజిక్ రాజా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మృతి కళా, సాహితీ రంగాలకు తీరనిలోటన్నారు. గత నవంబర్ లో హైదారాబాద్ లో ఆయనతో గడిపిన క్షణాలను గుర్తు చేసుకున్నారు. శంకు కేవలం కార్టూనిస్ట్ మాత్రమేగాక మంచి చిత్రకారుడు, రచయిత, డాక్యుమెంటరీ, ధారావాహికల దర్శకులు, బహుముఖ ప్రజ్ఞాశాలియని పేర్కొన్నారు. బాపు, ఆర్కే లక్ష్మణ్, శంకర్ పిళ్ళై, మారియో మిరాండా వంటి హేమాహేమీలపై డాక్యుమెంటరీలు, రావు బాలసరస్వతీ దేవి, మల్లు స్వరాజ్యం, పాలగుమ్మి విశ్వనాథం, కాపు రాజయ్య, వెంపటి చిన సత్యంలపై 'తెలుగు వెలుగులు', శంకరమంచి సత్యం 'అమరావతి కథలు', అలనాటి హాస్యరచయిత మునిమాణిక్యం నరసింహా రావు 'కాంతం కథలు', వంశీ వ్రాసిన 'మా పసలపూడి కథలు', సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత సలీం రచనల ఆధారంగా 'సలీం కథలు' నిర్మించి, దర్శకత్వం వహించి 6 నంది అవార్డులు అందుకున్నారని పేర్కొన్నారు. ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ, వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

## తన జన్మదినం సందర్బంగా కేటీఆర్ ను కలసిన మెంగని మనోహర్



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/ఆగస్ట్-25(అక్షరం న్యూస్)

కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్ తన జన్మదినాన్ని పురస్కరించుకొని టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) ను సోమవారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు కేటీఆర్ కు మనోహర్ అంబేద్కర్ విగ్రహం అందచేసారు ఈ సందర్భంగా కేటీఆర్ మనోహర్ కి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. కేటీఆర్ సేన ఆధ్వర్యంలో పార్టీ బలోపేతం ప్రజా సమస్య ల పై చేస్తున్న కార్యక్రమలపై చర్చించిన్నట్లు సమాచారం.



# చవితి రోజు ఓజి నుంచి సువ్విసువ్వి పాట విడుదల

కథానాయకుడు పవన్ కల్యాణ్ 'ఓజీ'తో థియేటర్లలో సందడి చేసేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన.. ప్రియాంక అరుల్ మోహన్ జంటగా నటించిన ఈ చిత్రాన్ని సుజీత్ తెరకెక్కించారు. డీవీవీ ఎంటర్-టైన్‌మెంట్ సంస్థ నిర్మించింది. ఇమ్రాన్ హాష్మీ ప్రతినాయకుడిగా నటించారు. ఈ సినిమా సెప్టెంబరు 25న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే ఈ నెల 27న వినాయక చవితి సందర్భంగా దీంట్లోని 'సువ్వి సువ్వి' అనే గీతాన్ని విడుదల చేయనున్నారు. అందులో పవన్, ప్రియాంక జంటగా నీటిలో దీపాల్ని వదులుతూ కనిపించారు. ఇది ముంబయి నేపథ్యంగా సాగే గ్యాంగ్‌స్టర్ డ్రామా కథతో రూపొందింది. పవన్ ఇందులో ఓజాస్ గంభీర అనే శక్తిమంతమైన పాత్రలో కనువిందు చేయనున్నారు. ఈ చిత్రానికి తమన్ సంగీతమందిస్తున్నారు. అభిమానులు త్వరలో రాబోయే క్షఏ సినిమా కోసం భారీ అంచనాలతో






ఎదురుచూస్తున్నారు. సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న క్షఏ కు సంబంధించిన ప్రమోషనల్ మెటీ-రియల్, పోస్టర్లు, గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇటీ-వల విడుదలైన మొదటి పాట సెన్సేషన్ క్రియేట్ చేయగా. ఈ పాటకు సంబంధించిన పోస్టర్‌లో పవన్ కళ్యాణ్, హీరోయిన్ ప్రియాంక రొమాంటిక్ స్టిల్‌లో కనిపించారు. దీపాల కాంతుల్లో ఇద్దరూ ప్రకాశిస్తున్నారు. ఇక ఆ పోస్టర్‌లో పవన్ కల్యాణ్ కుడి చేతిపై జపాన్ భాషలో మూడు పదాలు టాటూ రూపంలో ఉన్నాయి. వాటి అర్థం ఎంటా అని అభిమానులు తల కొట్టుకుంటున్నారు. అయితే సమాచారం ప్రకారం.. మొదటి అక్షరం: ప్రామిస్, రెండో అక్షరం: బలం , మూడో అక్షరం: ఫైర్ దీని అర్థం అంట. ఈ వార్త వైరల్ అవుతుంది. ఈ పవర్‌ఫుల్ వర్డ్స్.. ఈ మూవీలో పవన్ కళ్యాణ్ క్యారెక్టర్‌కు ప్రత్యేకత, సెన్సేషన్‌ను ఇస్తున్నాయి.

# పరదాలో తప్పులు వెదకడం సరికాదు

**నటి అనుపమ పరమేశ్వరన్**

అనుపమ పరమేశ్వరన్ నటించిన నాయికా ప్రాధాన్య చిత్రం 'పరదా' దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన ఈ సినిమా ఈనెల 22న విడుదలైన సంగతి తెలిసిందే. సోమవారం నిర్వహించిన థాంక్స్‌మీట్‌లో అనుపమ, ప్రవీణ్, నటుడు రాగ్ మయూర్ తదితరులు పాల్గొన్నారు. అనుపమ మాట్లాడుతూ.. నేను నటించిన వాటిలో 'పరదా' నాకు చాలా ఇష్టం. కొందరు ప్రేక్షకులు వినోదాత్మక చిత్రాలు చూడాలనుకుంటారు. మరికొందరు కథాబలం ఉన్న ఇలాంటి సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. ఎవరి అభిప్రాయం వారిది. 'పరదా'ని ఓ ప్రయోగాత్మక చిత్రంగా పేర్కొంటూనే కొందరు అందులో తప్పులు వెతుకుతున్నారు. సినిమానే కాదు వ్యక్తిగత జీవితంలోనూ మనం ఏదైనా కొత్తగా ప్రయత్నిస్తే.. మిశ్రమ స్పందనే వస్తుంది. కమర్షియల్ చిత్రంలో వేయి తప్పులు ఉన్నా పట్టించుకోరు. కానీ, నాయికా ప్రాధాన్య చిత్రాల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంటుంది. మేం పడిన కష్టాన్ని గుర్తిస్తే చాలని కోరుకుంటున్నా. మీరు ప్రోత్సహిస్తే ఇలాంటి కొత్త కంటెంట్ చిత్రాలు వస్తాయని అభిప్రాయం వ్యక్తంచేశారు. తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారన్న ఆశతో లేడీ ఓరియెం-టెడ్ మూవీ తెరకెక్కించానంటూ దర్శకుడు ప్రవీణ్ భావోద్వేగానికి గురయ్యారు. ప్రతి సినిమాలో




పాజిటివ్, నెగెటివ్ ఉంటాయి. 'పరదా' విషయంలో భూతద్దంలో చూసి మరీ తప్పులు వెతికి, దాన్ని హైలైట్ చేస్తున్నారు. మంచి కం-టె-ంట్‌ను వదిలేస్తున్నారు. సినిమా విడుదలై రోజులే అయింది. దాన్ని అప్పుడే జడ్జ్ చేయొద్దు. తెలుగులో ఇలాంటి కాన్సెప్ట సినిమా రాలేదని అనుకుంటు-న్నా. ముఖం కనిపించకుండా నటించేందుకు ఏ హీరోయిన్ అంగీకరిస్తుంది? కథను నమ్మి అనుపమ ఇందులో నటించింది. ఆమెకు జాతీయఅవార్డు రావాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు.

## డ్రీమ్ 11తో బీసీసీఐ ఒప్పందం రద్దు

**చేజారిన రూ.358 కోట్ల విలువైన ఒప్పందం**

భారత క్రికెట్ జట్టుకు ప్రధాన స్పాన్సర్‌గా ఉన్న ఫాంటసీ స్పోర్ట్స్ ప్లాట్‌ఫామ్ డ్రీమ్ 11తో బీసీసీఐ సంబంధాలు తెంచుకుంది. తాజాగా పార్లమెంట్‌లో ఆమోదం పొందిన "ప్రొమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్ %-% 2025" నేపథ్యంలో కీలక నిర్ణయం తీసుకున్నట్టు బీసీసీఐ సెక్రటరీ దేవాజిత్ సైకియా అధికారికంగా ప్రకటించారు. "భవిష్యత్తులోనూ ఇలాంటి సంస్థలతో ఒప్పందాలు చేయమని బీసీసీఐ ఖరారు చేసింది" అని ఆయన స్పష్టం చేశారు.బైజూస్ స్థానంలో 2023లో డ్రీమ్ 11 టీమ్ ఇండియాకు ప్రధాన స్పాన్సర్‌గా ముందుకొచ్చింది. రూ.358 కోట్ల విలువైన మూడేళ్ల ఒప్పందం బీసీసీఐతో కుదుర్చుకుంది. అయితే కొత్త చట్టం నేపథ్యంలో మధ్యలోనే డ్రీమ్ 11 వెనక్కి తగ్గింది. ఒప్పంద నిబంధనల ప్రకారం చట్టపరమైన కారణాలతో రద్దు చేసుకుంటే జరిమానా విధించరాదన్న షరతు ఉండటంతో బీసీసీఐ ఎలాంటి పెనాల్టీ విధించలేదు. రాబోయే సెప్టెంబర్ 9న యూఏఈలో ప్రారంభమయ్యే ఆసియా కప్ ముందు టీమ్ ఇండియాకు కొత్త ప్రధాన స్పాన్సర్ అవసరమైంది. ఇందుకోసం త్వరలోనే టెండర్లు ఆహ్వానించనున్నట్టు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. ఇదిలా ఉండగా డ్రీమ్ 11 ప్రస్తుతం పలు ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కూడా స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది. అయితే కొత్త చట్టం కారణంగా ఆ ఒప్పందాలు కూడా రద్దు కానున్నాయనే చర్చ జరుగుతోంది.రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గత శుక్రవారం ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు ఆమోదం తెలిపారు. లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదం పొందిన ఈ బిల్లు ద్వారా ఆన్‌లైన్ మనీ గేమ్స్ పూర్తిగా నిషేధం కానున్నాయి. నైపుణ్యం , అదృష్టం లేదా రెండింటిపైన ఆధారపడి ఉన్నా డబ్బుతో జరిగే గేమ్స్ నిషేధం కిందకే వస్తాయి.

## వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో బాలయ్యకుచోటు

- ప్రశంసలు కురిపించిన సినీ, రాజకీయ ప్రముఖులు
- మరెన్నో మైలురాళ్లు చేరుకోవాలని పవన్ ఆకాంక్ష



భారతీయ సినిమా రంగంలో 50ఏళ్ల అసాధారణ ప్రయాణాన్ని పురస్కరించుకుని అగ్ర కథానాయకుడు బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. లండన్‌కి చెందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోల్డ్ ఎడిషన్‌లో ఆయనకి చోటు- దక్కింది. భారతీయ చిత్ర పరిశ్రమలో ఈ గౌరవాన్ని పొందిన తొలి నటుడు ఆయనే. ఈ ఘనతని పురస్కరించుకుని ఈ నెల 30న హైదరాబాద్‌లో బాలకృష్ణను సత్కరించనుంది వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్. ఈ సందర్భంగా ఆ సంస్థ సీఈవో సంతోశ్ శుక్లా స్పందిస్తూ... నటుడిగా బాలకృష్ణ ఘనమైన వారసత్వాన్ని, హిందూపురం శాసనసభ్యుడిగా, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్‌గా ప్రజలకు అందించిన సేవల్ని ప్రశంసించారు. బాలకృష్ణ గొప్పతనం వెండితెరని మించి విస్తరించిందని, ఆయన అంకితభావం, సామాజిక సేవ స్ఫూర్తిదాయకం అన్నారు. అరుదైన ఈ గౌరవాన్ని పురస్కరించుకుని బాలకృష్ణకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌తో పాటు- పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. బాలకృష్ణ సినీ రంగానికి చేసిన సేవలకుగానూ భారత ప్రభుత్వం కొన్ని నెలల కిందే పద్మభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం బాలకృష్ణ 'అఖండ 2' చిత్రంలో నటిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, సినీ నటు-డు పవన్ కల్యాణ్ సైతం సోషల్ మీడియా ద్వారా బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన సినిమాకు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా.. ఆయన తన పోస్టులో బాలనటుడిగా తెలుగు చలన చిత్ర రంగంలోకి స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి నట వారసుడిగా అడుగుపెట్టి జానపదాలు, కుటుంబ కథా చిత్రాలు, యాక్షన్ చిత్రాలతో ప్రేక్షకులను మెప్పిస్తూ, నట జీవితంలో 50 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణం పూర్తి చేసుకున్న తరుణంలో వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు- సాధించిన ప్రముఖ నటులు, హిందూపురం ఎమ్మెల్యే పద్మ భూషణ్ నందమూరి బాలకృష్ణ గారికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను. ఆయన మరిన్ని సంవత్సరాలు తన నటనతో ప్రేక్షకులను అలరిస్తూ, ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు.

# షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకుంటున్న టాక్సిక్




కన్నడ, తెలుగుతోపాటు పాన్ ఇండియా ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్టుల్లో ఒకటి టాక్సిక్. కన్నడ స్టార్ హీరో యశ్ లీడ్ రోల్‌లో నటిస్తున్నాడు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ చిత్రానికి పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. లేడీ సూపర్ స్టార్ నయనతార, కియారా అద్వానీ

ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. కాగా ఈ సినిమాకు సంబంధించిన అప్‌డేట్ కోసం ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు అదిరిపోయే వార్తను షేర్ చేశారు మేకర్స్. ప్రస్తుతం 45 రోజుల యాక్షన్ షెడ్యూల్ కొనసాగుతోంది. హాలీవుడ్ యాక్షన్ డైరెక్టర్ జేజే పెర్రీ పర్యవేక్షణలో ఈ షెడ్యూల్ నడుస్తోంది. ఈ షెడ్యూల్‌లో పాల్గొంటు-న్న స్టంట్‌మ్యాన్లు అంతా భారత్‌కు చెందిన వారే కావడం విశేషం. హాలీవుడ్ స్టంట్ డైరెక్టర్‌తో భారత బృందం పని చేసే అవకాశం రావడం నిజంగా అరుదైన అవకాశమనే చెప్పాలి.

టాక్సిక్ చిత్రంలో బాలీవుడ్ భామలు హ్యూమా ఖురేషి, టారా సుటారియా కీ రోల్స్‌లో నటిస్తుండగా.. అక్షయ్ ఒబెరాయ్ మరో కీలక పాత్ర పోషిస్తున్నాడు. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి. టాక్సిక్‌లో రుక్మిణి వసంత్‌ను కీలక పాత్ర కోసం తీసుకున్నారని ఇప్పటికే ఆమెకు సంబంధించిన రెండు షెడ్యూల్స్ కూడా పూర్తయ్యాయని వార్తలు హల్ చల్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## కెజిఎఫ్ నటుడు దినేశ్ మృతి



సినీ పరిశ్రమలో విషాదం నెలకొంది. యష్ హీరోగా వచ్చిన కేజీఎఫ్ లో బాంబే డాన్ శెట్టి పాత్రలో నటించిన దినేష్ మంగళూరు కన్నుమూశారు. కొన్ని నెలలుగా అనారోగ్యంతో చికిత్స తీసుకుంటున్న ఆయన.. సోమవారం ఉదయం ప్రాణాలు విడిచారు. ఈ విషయాన్ని దినేష్ కుటు-ంబం తెలిపింది. ప్రస్తుతం ఆయన వయసు 63 ఏళ్లు. అంతకు ముందు ఎన్నో సినిమాల్లో నటించిన ఆయనకు కేజీఎఫ్ మూవీతో మంచి గుర్తింపు లభించింది. ఆయన మృతిపట్ల సినీ ప్రముఖులు సంతాపం తెలుపుతున్నారు. మంగళవారం సాయంత్రం ఆయన అంత్యక్రియలు జరగనున్నాయి. దినేష్ కేవలం నటు-డిగానే కాకుండా ఆర్ట్ డైరెక్టర్ గా ఎంతో ఫేమస్. దాదాపు 200లకు పైగా సినిమాలకు ఆర్ట్ డైరెక్టర్ గా పనిచేసి శాండల్ వుడ్ లో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. వీర మదకరి, చంద్రముఖి ప్రాణసకి, రాక్షస వంటి సినిమాలు ఆయనకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. దినేష్ ప్రస్తుతం రెండు సినిమాల్లో నటిస్తుండగానే మరణించారు.

## ఎన్నో విషయాల్లో కోహ్లీ కంటే ముందున్న పుజారా

చతేశ్వర్ పుజారా ఒక టెస్ట్ ఇన్నింగ్స్ లో అత్యధిక బంతులు ఎదుర్కొన్న భారతీయ బ్యాటర్. పుజారా 16 మార్చి 2017న రాంచీలో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో 525 బంతులు ఎదుర్కొన్నాడు. అందులో భాగంగా ఏకంగా 672 నిమిషాల పాటు బ్యాటింగ్ ఉన్నాడు. ఈ జాబితాలో అతని తరువాత రాహుల్ ద్రావిడ్ (495 బంతులు) ఉన్నాడు.చతేశ్వర్ పుజారా ఫస్ట్ క్లాస్ క్రికెట్లో అత్యధిక డబుల్ సెంచరీలు సాధించిన భారత బ్యాటర్. అతను తన కెరీర్లో మొత్తం 18 డబుల్ సెంచరీలు చేశాడు. ఓవరాల్ జాబితాలో పుజారా నాల్గవ స్థానంలో ఉన్నాడు. మొదటి స్థానంలో డాన్ బ్రాడ్‌మన్ ఉండగా.. ఆయన పేరిట 37 డబుల్ సెంచరీలు ఉన్నాయి.టెస్ట్ మ్యాచ్ విజయాలలో అత్యధికంగా 50ం స్కోర్లు చేసిన 3వ భారత క్రికెటర్ చతేశ్వర్ పుజారా.

# హెడ్‌కోచ్‌గా 'దాదా'కు అవకాశం



భారత మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ దక్షిణాఫ్రికాకు చెందిన ఎస్ఏ20 జట్టు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా నియమితులయ్యారు. 2026 సీజన్‌కు ముందు ఆయనను హెడ్ కోచ్‌గా నియమించింది యాజమాన్యం. ఇన్నాళ్లు ప్రిటోరియా క్యాపిటల్స్‌కు ప్రధాన కోచ్‌గా ఇంగ్లాండ్ మాజీ బ్యాటర్ జొనాథన్ ట్రాట్ ఉన్నారు. అయితే ఆయన శనివారం హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. దీంతో బీసీసీఐ మాజీ చీఫ్ గంగూలీని ఆ జట్టు హెడ్ కోచ్?గా నియమిస్తూ సెంచూరియన్ బేస్డ్? ఫ్రాంచైజ్ నిర్ణయం తీసుకుంది. "ప్రిటోరియా క్యాపిటల్స్ శిబిరానికి రాజకీర్తిని తీసుకురావడానికి ప్రిన్స్ సిద్ధంగా ఉన్నారు. సౌరవ్ గంగూలీని మా కొత్త ప్రధాన కోచ్?గా ప్రకటించడానికి మేము సంతోషిస్తున్నాము" అని సెంచూరియన్ బేస్డ్? ఫ్రాంచైజ్ తన ఇన్?స్టాగ్రామ్?లో పోస్టు పెట్టింది. ఓ క్రికెట్ జట్టుకు ప్రధాన కోచ్?గా వ్యవహరించడం గంగూలీకి ఇదే మొదటిసారి కావడం గమనార్హం. 2018 నుంచి 2019 మధ్య గంగూలీ ఐపీఎల్ జట్టు ఢిల్లీ క్యాపిటల్స్??కు డైరెక్టర్?గా ఉన్నారు. బీసీసీఐ అధ్యక్షుడైన తరువాత, ఆ డైరెక్టర్? పదవి నుంచి వైదొలిగారు. వాస్తవానికి ఢిల్లీ క్యాపిటల్స్ సహ యజమాని అయిన జేఎస్?డబ్ల్యూ స్పోర్ట్స్? యాజమాన్యంలోనే ప్రిటోరియా క్యాపిటల్స్ కూడా ఉంది. గతేడాది గంగూలీ జేఎస్?డబ్ల్యూ క్రికెడ్ డైరెక్టర్?గా నియమితులయ్యారు. ఎస్?ఏ20- 2025 సీజన్?కు ముందు ట్రాట్?ను ప్రిటోరియా క్యాపిటల్స్? ప్రధాన కోచ్?గా నియమించారు. అయితే ఆ సీజన్?లో ఆడిన 10 గ్రూప్? మ్యాచుల్లో 8 మ్యాచులు ఓడిపోయి, నాకౌట్?ను చేరుకోలేకపోయింది. ఆరు జట్ల టీ20 లీగ్? పట్టికలో ఐదో స్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలోనే ఆయన హెడ్ కోచ్ పదవి నుంచి తప్పుకున్నారు. 'జొనాథన్ ట్రాట్ మీ నాయకత్వం, జట్టు పట్ల అచంచలమైన మీ అంకితభావానికి ఎప్పటికీ కృతజ్ఞులం. మీ తదుపరి సాహసానికి బెస్ట్ విషెస్? చెబుతున్నాం' అని ప్రిటోరియా క్యాపిటల్స్ తన సోషల్ మీడియాలో రాసింది. దీంతో ఆయన స్థానంలో బంగాల్ టైగర్ సౌరవ్ గంగూలీని తీసుకున్నారు. మరి ఆ జట్టును సౌరవ్ విజయపథంలోకి తీసుకురాగలరా అనేది చూడాలి. టీమ్ఇండియా ఆటగాడిగా, కెప్టెన్‌గా అంతర్జాతీయ క్రికెట్‌లో చెరగని ముద్ర సౌరభ్ గంగూలీ సొంతం. తన 16 ఏళ్ల కెరీర్?లో వేసిన గంగూలీ జట్టుకు ఎన్నో విజయాలు అందించారు. కష్ట కాలంలో ఉన్న సమయంలో కెప్టెన్సీ చేపట్టి జట్టు గతినే మార్చేశారు. కెప్టెన్‌గా జట్టును అద్భుతంగా నడిపించడంతోపాటు అనేక విజయాలు అందించారు. బీసీసీఐ అధ్యక్షుడిగా కూడా భారత జట్టుకు సేవలందించారు. ఇప్పుడు మొదటిసారిగా ఓ జట్టుకు హెడ్ కోచ్?గా బాధ్యతలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో, తన కెరీర్‌లో ఎన్నోసార్లు హాఫ్ సెంచరీలు (80లు, 70లు) చేశాక, వాటిని సెంచరీలుగా మార్చలేకపోయిన అనుభవాన్ని పంచుకున్నారు. కొన్ని సందర్భాల్లో 80-90ల్లో విఫలమైన ఇన్నింగ్స్ ఉన్నాయని, వాటిని సరైన సెంచరీలుగా మలిస్తే 50 సెంచరీల మైలురాయిని దాటేవాడినని అన్నారు. ఇంటర్నేషనల్? క్రికెట్?లో 38 అద్భుతమైన సెంచరీలు సాధించినప్పటికీ, ఏదో తెలియని లోటు ఉన్నట్లు చెప్పారు. ఇప్పటికీ తనకు తన పాత ఇన్నింగ్స్? చూడడమంటే చాలా ఇష్టమని చెప్పారు.

# టీమిండియా ముందున్న కొత్త టార్గెట్ ఆసియా కప్ 2025



కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్

భారత క్రికెట్ జట్టుకు హెడ్ కోచ్‌గా గౌతం గంభీర్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి వైట్ బాల్ మ్యాచ్‌లలో అతని రికార్డు బాగుంది. టెస్ట్ సిరీస్‌లో అయితే మిశ్రమ ఫలితాలు వస్తున్నాయన్న కారణంగా కొన్ని రోజుల కిందట ట్రోలింగ్ బాధితుడిగా మారాడు. టీమిండియా ముందున్న కొత్త టార్గెట్ ఆసియా కప్ 2025. ఈ ఆసియా దేశాలు పాల్గొనే టోర్నీలో విజేతగా నిలిచి సత్తా చాటాలని భారత జట్టు భావిస్తోంది. ఈ సారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుండటం మనకు కలిసి రానుంది. హెడ్ కోచ్ గంభీర్‌కు కేవలం 15 నెలల్లో టీమ్ ఇండియాకు రెండో ట్రోఫీని గెలిపించే అవకాశం వచ్చింది. ఇంతకు ముందు, గంభీర్ హెడ్ కోచ్‌గా భారత్ 2025 ఛాంపియన్స్ ట్రోఫీని గెలుచుకుంది. అంతకు ముందు ద్రావిడ్ కోచ్‌గా 2024 టీ20 ప్రపంచ కప్ భారత్ నెగ్గింది. టీ20లలో కోచ్ గంభీర్ కోచింగ్ రికార్డు ఎలా ఉందో చూడండి. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి జట్టు మొత్తం 13 టీ20 మ్యాచ్‌లు ఆడగా.. వాటిలో 11 సార్లు విజయం సాధించింది. కోచ్‌గా గంభీర్ టీ20లలో 85 శాతం విజయాలతో బెస్ట్ అనిపించుకున్నాడు. తమ్ గంభీర్ 2024 టీ20 ప్రపంచ కప్ తర్వాత హెడ్ కోచ్‌గా బాధ్యతలు తీసుకున్నాడు. మొదటిసారిగా శ్రీలంకతో జరిగిన సిరీస్‌లో భారత కోచ్ పదవిని చేపట్టాడు, అంతకుముందు జింబాబ్వే పర్యటనలో లక్ష్మణ్ తాత్కాలిక కోచ్‌గా ఉన్నాడు. గంభీర్ కోచ్‌గా 13 మ్యాచ్‌లలో టీమిండియా కేవలం దక్షిణాఫ్రికా, ఇంగ్లాండ్‌తో మాత్రమే ఓటమిపాలైంది. గంభీర్ కోచ్ అయ్యాక సంజూ శాంసన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, వరుణ్ చక్రవర్తి టీ20లలో అద్భుతమైన ప్రదర్శన చేశారు. తాజాగా గంభీర్ కోచ్‌గా భారత్ తొలిసారిగా ఆసియా కప్‌లో బరిలోకి దిగడానికి సన్నద్ధమవుతోంది. వన్డే ఫార్మాట్‌లో ఆడిన ఆసియా కప్ టోర్నమెంట్‌లలో భారత మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్ 13 మ్యాచ్‌లలో 44.07 సగటుతో 573 పరుగులు చేయగా.. ఇందులో ఒక సెంచరీ, 5 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టీ20 ఫార్మాట్‌లో జరిగిన ఆసియా కప్‌లో గంభీర్ ఎప్పుడూ ఆడలేదు. గంభీర్ చివరగా 2012లో ఆసియా కప్‌లో భారత జట్టుకు ప్రాతినిథ్యం వహించాడు. ఏడాది తరువాత శుభ్‌మన్ గిల్ జట్టులోకి వచ్చాడు. కానీ రెగ్యూలర్ గా టీ20లు ఆడుతూ అద్భుత ప్రదర్శన చేసిన శ్రేయస్ అయ్యర్‌ను సెలక్ట్ చేయకపోవడంపై ఇప్పటికీ విమర్శలు వస్తున్నాయి. ఇంగ్లాండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపిక చేయకపోవడం, ఆసియాప్ కప్ లోనూ మొండిచేయి చూపించడంతో పలువురు మాజీ క్రికెటర్లు అయ్యర్‌కు మద్దతు తెలిపారు.

**ఆసియా కప్ కోసం ఎంపిక చేసిన జట్టు..**

సూర్య కుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్) శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, వరుణ్ చకరవర్తి, కుల్దీప్ యాదవ్

# తల్లిదండ్రులు కాబోతున్న రాఘవ్,పరిణితీ చోప్రా

ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా, బాలీవుడ్ నటి పరిణీతి చోప్రా దంపతులు తమ అభిమానులకు శుభవార్త చెప్పారు. త్వరలోనే తమ ఇంట్లోకి పండంటి బిడ్డ రాబోతోందని సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ఇరువురూ చేతులు పట్టుకొని నడుస్తున్న వీడియోను షేర్ చేస్తూ.. 'మా చిన్ని ప్రపంచం.. త్వరలో మా జీవితాల్లోకి రాబోతోంది' అంటూ రాసుకొచ్చారు. దీంతో అభిమానులు, బాలీవుడ్ తారలు వీరికి శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఇటీవల వీరు పాల్గొన్న కపిల్ షోలో మాట్లాడుతూ.. త్వరలోనే గుడ్ న్యూస్ చెబుతామని క్లూ ఇచ్చారు. ఆమ్‌ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చడ్డా - పరిణీతి 2023 సెప్టెంబర్‌లో వివాహబంధంతో ఒక్కటయ్యారు. రాజస్థాన్ రాష్ట్రం ఉదయ్‌పుర్‌లోని లీలా ప్యాలెస్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. ప్రియాంక చోప్రా బంధువుగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు నటి పరిణీతి చోప్రా. 2011లో విడుదలైన 'లేడీస్ వర్సెస్ రికీ బహ్ల్'లో కీలక పాత్ర పోషించారు. 'కిల్ దిల్', 'డిష్యూం', 'గోల్‌మాల్ అగైన్', 'కేసరి', 'సైనా' వంటి చిత్రాల్లో ఆమె కథానాయికగా ప్రేక్షకులను అలరించారు. చివరిగా 'అమర్ సింగ్ చంకీల'తో హిట్‌ను సొంతం చేసుకున్నారు.






Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609